జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php




సంపుటి 15 సంచిక 83 విశాఖపట్నం బుధవారం 30 నవంబరు 2022 8 పేజీలు వెల : 5.00

# ఏపీలో కుర్చీలాట..!



విజయవాడ, నవంబర్ 29, :ఏపీలో వైసీపీ ప్రభుత్వాన్ని ఎదుర్కోవడానికి విపక్షాలన్నీ ఏకం కావాలని ఇప్పటికే చంద్రబాబుతో పాటు జనసేన అధినేత పవన్ కల్యాణ్ కూడా పిలుపునిచ్చారు.. ఒకవేళ పవన్ కల్యాణ్ – చంద్రబాబు కలిసి రంగంలోకి దిగితే ఎవరెన్నిన్ని సీట్లలో పోటీ చేస్తారన్నది తేలాల్సి ఉంది. అంతేకాదు సిఎం అభ్యర్థి ఎవరన్నది కూడా స్పష్టం చేయాల్సి ఉంది. ఒకవేళ చంద్రబాబు సిఎం అయితే మరి జనసేన అధినేత ఏ పదవి తీసుకుంటారన్నది పాయింట్. పవన్ కల్యాణ్ కి పదవులపై ఆసక్తి లేకపోయినా ఆయన పార్టీ నేతలు, అభిమానులు మాత్రం ఊరు కుంటారా ? సిఎం పదవి తీసు కోవాల్సిందేనని పట్టుబడతారు. మరి చంద్రబాబు అండ్ టీమ్ జనసేన కోరికని తీర్చుతుందా అన్నది ఆలోచించాల్సిన విషయం. ఇక రెండవది టిడిపితో కాకుండా బీజేపీతో వెళ్తే జనసేన ఎన్నిసీట్లు గెలుస్తుందన్నది కూడా ఆలోచించాల్సిన విషయమేనంటున్నారు. ఎందుకంటే కాషాయానికి ఏపీలో పట్టులేదు. ఇక జనసేన అధినేతకి ఇమేజ్ ఉన్న గెలుపుకి అదెంత ఉపయోగపడతాయన్నది ఆలోచించాల్సిన విషయం. గత ఎన్నికల్లో ఒక్క సీటుకే పరిమితమైన జనసేన ఇప్పుడు బీజేపీతో కలిస్తే ఎన్ని సీట్లు అందుకుంటుంది, టిడిపితో జత కలిస్తే ఎన్ని స్థానాలు గెలుచుకుంటుంది? అయిష్టంతోనే కామ్రేడ్లు కూడా చేతులు కలిపారు. ఏపీ రాజకీయ ముఖచిత్రం మారుతుందని చెప్పిన జనసేన అధినేత ఆ దిశగా అడుగులు వేస్తున్నారా ? ఎట్టిపరిస్థితుల్లోనూ వచ్చే ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి రాకుండా చేస్తామంటున్న పవన్ మాటల వెనక ఉన్న ఆంతర్యం ఏంటి ? ప్రభుత్వ వ్యతిరేక ఓటుని చీలనివ్వమంటున్న పవన్ కల్యాణ్ రానున్న ఎన్నికల్లో ఎవరితో పొత్తు పెట్టుకుంటారు ? బీజేపీతో లాభమా టిడిపితో అధికారం సాధ్యమా ? అన్నదే ఇప్పుడు ప్రధాన అంశం. జనసేనకి బలమైన లీడర్ లేదన్నది ఆపార్టీకి కూడా తెలుసు. బూత్ మేనేజ్ మెంట్ మెంబర్లు కూడా లేదని స్వయంగా ఆపార్టీ అధినేత పవన్ కల్యాణే స్పష్టం చేశారు. అయితే రూట్ మ్యాప్ ఇవ్వని కారణంగా టిడిపితో కలిసి ముందుకు వెళ్లేందుకు నిర్ణయించానని ఇటీవలే జనసేన అధినేత ప్రకటించారు.

# ఏప్రిల్ నుంచి విశాఖ కేంద్రంగా పాలన



విశాఖపట్నం : వచ్చే ఏడాది ఏప్రిల్ నుంచి సిఎం జగన్మోహన్‌రెడ్డి విశాఖ కేంద్రంగా పాలన సాగించనున్నారని రాష్ట్ర పరిశ్రమలు, ఐటి శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ తెలిపారు. ఎపి హైకోర్టు తీర్పుపై సోమవారం సుప్రీంకోర్టు కొన్ని కీలక వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో విశాఖలోని ప్రభుత్వ అతిథి గృహంలో అమర్‌నాథ్ మీడియా సమావేశం నిర్వహించారు. సుప్రీం వ్యాఖ్యలు న్యాయ వ్యవస్థపై మరింత నమ్మకాన్ని పెంచాయని పేర్కొన్నారు. ఇప్పటికైనా చంద్రబాబు నాయుడు, ఆయన తోక పార్టీలు బుద్ధి తెచ్చుకోవాలని అన్నారు. అభివృద్ధి ఒకే చోట కేంద్రీకృతమైతే మిగిలిన ప్రాంతాలు నష్టపోతాయని, అందువల్లే తమ ప్రభుత్వం మూడు రాజధానుల నిర్ణయం తీసుకుందని చెప్పారు. శాసనసభకు ఉన్న అధికారాలను ప్రశ్నిస్తూ గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రజల అభిప్రాయాలకు భిన్నంగా ఉందని అప్పుడే చెప్పామన్నారు.



# వైఎస్ వివేకా హత్యకేసు విచారణ తెలంగాణకు బదిలీ


అమరావతి: వైఎస్ వివేకా హత్యకేసు విచారణ తెలంగాణకు సుప్రీంకోర్టు బదిలీ చేసింది. వివేకా కుమార్తె సునీత పిటిషన్ పై సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. జస్టిస్ ఎంఆర్ షా, జస్టిస్ బీవీ నాగరత్న ధర్మాసనం తీర్పు వెల్లడించింది. హైదరాబాద్ సీబీఐ స్పెషల్ కోర్టుకు సుప్రీంకోర్టు బదిలీ చేసింది. హత్య కేసులో సాక్ష్యాధారాలు ధ్వంసం చేసినట్లు ఆధారాలున్నాయని సుప్రీంకోర్టు తెలిపింది. విచారణపై వివేకా కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారని సుప్రీంకోర్టు తెలిపింది. వివేకా కుటుంబ సభ్యుల ప్రాథమిక హక్కులకు భంగం కలగకూడదని సుప్రీంకోర్టు తెలిపింది.

# ప్రధానికేమన్నా వంద తలలున్నాయా ..: ఖర్గే



గాంధీనగర్ : ప్రధాని మోడీని రావణుడితో పోలుస్తూ.. ఆయనకేమైనా వంద తలలున్నాయా అంటూ ఖర్గే వ్యాఖ్యానించారు. ప్రధాని అయిన మోడీ తన విధులను మరిచిపోయి ప్రచారానికి ప్రాముఖ్యతనిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఎన్నికలు ఏవైనా తన గురించే మాట్లాడుతున్నారని అన్నారు. ఎప్పుడూ తన గురించే మాట్లాడుకుంటున్నారు.. ఆయన పేరుతో ఓట్లు అడుగుతున్నారు. ఎన్నిసార్లు ప్రధాని మోడీ ముఖం చూడాలి.. ఆయనకు రావణుడిలా 100 తలలు ఉన్నాయా..? అంటూ ఖర్గే ప్రశ్నించారు. "మున్సిపాలిటీ ఎన్నికలు అయినా.. కార్పొరేషన్ ఎన్నికలు అయినా.. లోక్‌సభ, పార్లమెంటు ఎన్నికలు అయినా సరే.. మోడీ పేరుతో ఓట్లు అడగడం నేను చూస్తూనే ఉన్నాను.. అభ్యర్థి పేరుతో ఓట్లు అడగండి.. మోడీ వచ్చి మున్సిపాలిటీకి పనిచేస్తారా? మీకు అవసరమైన సమయంలో మోడీ మీకు సహాయం చేస్తారా..? అంటూ ప్రజలను ప్రశ్నించారు. ఖర్గే చేసిన వ్యాఖ్యలపై బిజెపి పార్టీ విరుచుకుపడుతోంది. ఖర్గే 'గుజరాత్ పుత్రుడిని అవమానిస్తున్నారు' అంటూ బిజెపి ఆరోపించింది. ఈ వ్యాఖ్యలపై బిజెపి ఐటి సెల్ చీఫ్ అమిత్ మాల్వియా స్పందించారు. గుజరాత్ ఎన్నికల్లో బిజెపిని తట్టుకోలేకే కాంగ్రెస్ అధ్యక్షుడు ఇలాంటి నియంత్రణ లేని వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. "మౌత్ కా సౌదాగర్" (మరణాల వ్యాపారి), "రావణ్" అంటూ ప్రధాని మోడీని కాంగ్రెస్ పార్టీ అవమానిస్తూనే ఉందని అన్నారు.

# ఆంధ్రప్రదేశ్ సిఎస్‌గా జవహర్ రెడ్డి



అమరావతి : ఆంధ్రప్రదేశ్ సిఎస్‌గా డా.కె.ఎస్. జవహర్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. 1990 బ్యాచ్‌కి చెందిన ఐఎఎస్ ఆఫీసర్ అయిన జవహర్ ప్రస్తుతం సిఎంకి ప్రత్యేక కార్యదర్శిగా కొనసాగుతున్నారు. ప్రస్తుత ప్రధాన కార్యదర్శి సమీర్ శర్మ ఈ నెల 30న పదవీ విరమణ చేయనున్నారు. ఆయన స్థానంలో సిఎస్‌గా జవహర్ డిసెంబర్ 1 నుండి బాధ్యతలు చేపట్టనున్నారు.

# యన్.టి.ఆర్.జిల్లా పార్స్ అడ్వైజరీ కమిటీ ఏర్పాటు

## పార్స్ అడ్వైజరీ కమిటీ ఛైర్మన్‌గా తట్టి అర్జునరావు



విజయవాడ(ప్రజాపాలన ప్రతినిధి ):బహుజన రాజ్యాధికారం లక్ష్యంగా ముందుకు దూసుకెళ్తున్న ఫూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి యన్.టి.ఆర్.జిల్లా పార్స్ అడ్వైజరీ కమిటీ ఏర్పాటు చేశారు.విజయవాడ స్నేహా కార్యాలయం లో జరిగిన పార్స్ సమావేశం లో స్టేట్ కో ఆర్డినేటర్ **నమ్మి.అప్పారావు మాట్లాడుతూ** బహుజన రాజ్యాధికార స్థాపనకు నియోజక వర్గ కమిటీల నిర్మాణ క్రమం లో ఎ.పి లో 80 నియోజక వర్గాలలో కమిటీలు పూర్తయ్యాయని,ఒక లక్షా ఇరవై వేలమంది సభ్యులుగా చేరినట్లు తెలియచేశారు. ఈ సందర్భంగా పార్స్ నేషనల్ కన్వీనర్ డాక్టర్ **కటికల.శివభాగ్యారావు** మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ఉపయోగం లేని రిజర్వేషన్లు మనకు అవసరమా? ఎస్ సి, ఎస్ టి, బిసి, మైనార్టీ లలో సంఘాల నాయకులుగా ఎదిగిన వారిని పదవులు ఆశ చూపి,మనలో వున్న రాజకీయ చైతన్యాన్ని నిర్వీర్యం చేసి,రాజ్యాధికారం రాకుండా చేసి మనలను మనుష లుగా కాకుండ ఓటుగానే చూస్తున్నారు,ఇప్పటికీ అనేక కులాలకు రాజకీయ ప్రాతినిధ్యం లేకుండా పోయింది,కాబట్టి బహుజన రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో



ప్రకటించబోయే రాజకీయ వేదిక ద్వారా బాబాసాహెబ్ అంబేద్కర్ గారు సూచించిన విధంగా ప్రత్యేక నియోజక వర్గాలు సాధించి ఐదు లక్షలు జనాభా వున్న ప్రతీ కులానికీ రాజకీయ ప్రాతినిధ్యం ఇచ్చి అందరూ చట్టసభలలో వుండే విధంగా జరగాలంటే బహుజన రాజ్యాధికారం సాధించాలి.

**జె.బి.రాజు మాట్లాడుతూ**

దేశం సంక్షేమంగా వుండాలంటే బహుజన రాజ్యాధికారం తోనే సాధ్యమౌతుందన్నారు.బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ తన కుటుంబాన్ని,తన ఆరోగ్యాన్ని త్యాగం చేసి మనకు అనేక అవకాశాలు కలిగే విధంగా మహోన్నతమైన రాజ్యాంగాన్ని మన దేశానికి అందిస్తే ,, దానిని అమలు పరచ కుండా , ఓటు రాజకీయాలు ను నోటు రాజకీయాలు గా చేసిన మనువాద వివాదాన్ని తిప్పికొట్టి ,రాజ్యాంగం వున్నది వున్నట్లుగా అమలు జరగాలంటే బహుజన రాజ్యాధికారం తప్పనిసరిగా సాధించాలని,మనము (మిగతా 2లో..)

# గుజరాత్‌లో ముగిసిన తొలిదశ ఎన్నికల ప్రచారం..




గుజరాత్ :అసెంబ్లీ ఎన్నికల తొలిదశ ప్రచారం ముగిసింది. డిసెంబర్ 1న గుజరాత్‌లో తొలిదశ పోలింగ్ జరుగుతుంది. తొలిదశ పోలింగ్‌లో 89 అసెంబ్లీ సీట్లలో ఎన్నికలు జరుగుతాయి. డిసెంబర్ 5వ తేదీన రెండో దశ పోలింగ్ జరుగుతుంది. రెండోదశలో 93 స్థానాల్లో ఎన్నికలు ఉంటాయి. కాగా, గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలను బీజేపీ చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. అందుకే ప్రధాని మోదీ , కేంద్రమంత్రి అమిత్‌షా , బీజేపీ అధ్యక్షుడు నడ్డా ప్రచార బాధ్యతలను తమ భుజాలపై వేసుకున్నారు. వారంలో నాలుగు రోజులు గుజరాత్ లోనే గడుపుతున్నారు ప్రధాని మోదీ. ఈసారి ఎలాగైనా అధికారం నిలబెట్టుకోకపోతే ఆ ప్రభావం 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ప్రధాని మోదీపై పడుతుందని భావిస్తున్న బీజేపీ.. తీవ్రంగా పోరాడుతోంది.

**ఖర్గే చేసిన వ్యాఖ్యలపై రగడ..**

అయితే గుజరాత్ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీపై కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే చేసిన వ్యాఖ్యలపై రగడ రాజుకుంది. మోదీ 100 తలలు ఉన్న రావణాసురుడి లాంటి వాడని అన్నారు. గల్లీ ఎన్నికల్లో కూడా మోదీ ప్రచారం చేస్తూ తరచుగా మాటల మారుస్తున్నారని అన్నారు. "ఎవరి ముఖం చూడవద్దు. నా ముఖం చూసి ఓటేయ్యాలని మోదీ అంటారు. ఎన్నిసార్లు మీ ముఖం చూడాలి. కార్పొరేషన్ ఎన్నికల్లో, ఎమ్మెల్యే ఎన్నికల్లో, ఎంపీ ఎన్నికల్లో నా ముఖమే చూసి ఓటేయ్యాలని అడుగుతారు. ఎన్నిసార్లు చూడాలి. మీరు రావణుడి లాగా 100 తలలు ఉన్నాయా?" అని సీరియస్ కామెంట్స్ చేశారు ఖర్గే. అయితే, కాంగ్రెస్ అధ్యక్షుడి కామెంట్స్‌పై బీజేపీ నేతలు తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు. గుజరాత్ ప్రజలు ఓట్ల రూపంతో కాంగ్రెస్‌కు గట్టి బుద్ధి చెబుతారని కౌంటరిచ్చారు.

ఇక గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్, ఆప్ ల మధ్య ముక్కోణపు పోరు సాగుతోంది. ఇందులో బీజేపీ మరోసారి అధికారం నిలబెట్టుకునేందుకు తీవ్రంగా శ్రమిస్తుండగా.. దానికి అడ్డుకట్ట వేసేందుకు కాంగ్రెస్, ఆప్ పోరాడుతున్నాయి. ఈ రెండు పార్టీల మధ్య ఓట్ల చీలికపై బీజేపీ భారీ ఆశలే పెట్టుకుంది.



# బడుగుల జీవితాల్లో వెలుగులు: అంబటి రాంబాబు



కంకణాలవల్లి (సత్తెనపల్లి ) :ప్రజాపాలన బడుగు, బలహీన వర్గాల బ్రతుకుల్లో వెలుగులు నింపుతూ, ఆర్థిక భరోసా కల్పించేలా సంక్షేమ పథకాలు రాష్ట్రంలో అమలవుతున్నాయని జలవనురుల శాఖామాత్యులు లిఅంబటి రాంబాబులి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని కంకణాలపల్లి గ్రామపంచాయతీలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నా రు. ముందుగా రాష్ట్ర ప్రభుత్వం ముద్రించిన కరపత్రాలను ఆయన 372 నివాసలకు తిరిగి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయం పరిధిలో గత మూడేళ్లలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాల ద్వారా రూ. 17.05 కోట్ల సంక్షేమ సాయం అందిందన్నారు. వీటిలో సంక్షేమ పథకాలకు రూ.14.18 కోట్లు,అభివృద్ధి పనులకు రూ.2.87 కోట్లు మంజూరయ్యాయని ఆయన వివరించారు.

**రూ.14.18 కోట్ల సంక్షేమ సాయం**

రైతు భరోసా ద్వారా 397 మందికి రూ.1.45 కోట్లు, అమ్మఒడి ద్వారా 338 మందికి రూ. 1.198 కోట్లు, వైఎస్ఆర్ చేయూత ద్వారా 215 మందికి రూ. 6.84 లక్షలు,జగనన్న తోడు ద్వారా 26 మందికి రూ. 0.12 లక్షలు, వైఎస్ఆర్ ఆసరా ద్వారా 673 మందికి రూ.6.90 కోట్లు, డ్వాక్రా సున్నా వడ్డీ రుణాల ద్వారా 728 మందికి రూ.10.68 లక్షలు,క్రాప్ ఇన్సూరెన్స్ ద్వారా 28 మందికి రూ.3.10 లక్షలు, కాపు నేస్తం ద్వారా 23 మందికి 4.95 లక్షలు,వాహన మిత్ర ద్వారా 22 మందికి రూ.5.10 లక్షలు, విద్యా దీవెన ద్వారా 264 మందికి రూ.67.42 లక్షలు, వసతి దీవెన ద్వారా 157 మందికి రూ.19.61 లక్షలు, వైఎస్ఆర్ పెన్షన్ కానుక ద్వారా 551 మందికి 3.72 కోట్లు, సంక్షేమ సాయం అందింది.వైఎస్ఆర్ ఈబీసీ ద్వారా 68 మందికి 10.2 లక్షలు, జగనన్నచేదోడు ద్వారా 7 మందికి 1.4 లక్షలు, రైతులకు ఇన్పుట్ సబ్సిడీ ద్వారా 7 కి 45.28 వేలు ,వైఎస్ఆర్ ఆరోగ్య ఆసరా ద్వారా 22 మందికి 1.56 లక్షలు,డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్య శ్రీ ద్వారా 52 మందికి 15.42 లక్షలు, వైఎస్ఆర్ భీమా ద్వారా 7 మందికి 8.2 లక్షలు,వైఎస్ఆర్ సున్నా వడ్డీ పంట రుణాలు(రైతులకు) 109 మందికి 3.76 లక్షలు,పాస్టర్ లకు గౌరవ వేతనం ద్వారా 1 మందికి 5000 లు అందించామన్నారు.

**గడప వద్దకే పరిపాలన,సంక్షేమం**

నూతన సంస్కరణతో గడప వద్దకే పరిపాలన భవనాలు, వ్యవసాయ,వైద్య శాఖలకు చెందిన శాశ్వత భవనాలను ఈ ప్రభుత్వం అందించిందన్నారు.నాడు- నేడు పథకం మొదటి విడత ద్వారా స్కూల్ అభివృద్ధికి రూ.8.3 లక్షలు, 14 వ ఆర్థిక సంవత్సరంలో సిసి రోడ్లు పనులకు గాను 25.64 లక్షలు పనులు ,15 వ ఆర్థిక సంవత్సరంలో మురుగు కాల్వల నిర్మాణ పనులకు గాను 13.56 లక్షలు పనులు,కంకణాలపల్లి బిసి ఏరియాలో సిసి డ్రైన్స్ నిర్మాణంకు గాను రూ. 20 లక్షలు పనులు, చెరువుల అభివృద్ధి కొరకు రూ. 11.55 లక్షలు మంజూరయ్యాయన్నారు.గ్రామంలో ఉపాధిహామీ పథకం ద్వారా గ్రామ సచివాలయం,రైతు భరోసా కేంద్రం,విలేజ్ క్లినిక్ కి రూ 88.3 లక్షలు మంజూరయ్యాయి. ప్రారంభానికి సిద్ధమయ్యాయని తెలిపారు. నాడు -నేడు రెండో విడతలో రూ.1.02 కోట్లు మంజూరయి, పనులు జరుగుచున్నవని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రాయపాటి పురుషోత్తమ రావు, ఉమ్మడి గుంటూరు జిల్లా రైతు సలహా మండలి సభ్యులు కళ్లం విజయభాస్కర రెడ్డి , ఎంపిపి జైబూన్ బి, శ్యాంసన్, సర్పంచ్ చెరుకూరి వన్నూరు, ఎంపీటీసీ సభ్యులు నిత్యా ప్రియదర్శిని, నాయకులు గొడుగుల సుబ్బారావు,రవిరాజ్, ఈసా, ఎంపిడిఓ సత్యనారాయణ, తహశీల్దార్ నగేష్, అన్ని శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు తదితరులు ఉన్నారు

## డ్వాక్రా మహిళలకు కుట్టు మిషన్లు, స్త్రీనిధి చెక్కులను పంపిణీ చేసినఎమ్మెల్యే పిఆర్కె



దుర్గి ప్రజా పాలన ప్రతినిధి.మండల కేంద్ర మైన దుర్గి మండల పరిషత్ కార్యాలయంలో వద్ద మంగళవారం వై య స్సార్ క్రాంతి పథంఆ ధ్వర్యంలో మాచర్ల ని యోజకవర్గ స్థాయి లో ఏర్పాటు చేసిన స్వ యం సహాయక సం ఘాల మహిళలకు జీవనోపాధి కల్పించేం దుకు ప్రభుత్వం అం దిస్తున్న కుట్టు మిష న్ల ,స్త్రీ నిధి చెక్కు ల పంపిణీ కార్యక్రమంలో మాచర్ల శాసన సభ్యు లు ,ప్రభుత్వ విఫ్ ,ప ల్నాడు జిల్లా అభివృద్ధి చైర్మన్ పిన్నెల్లి రామకృ ష్ణారెడ్డి పాల్గొని మాట్లా డారు. ఈకార్యక్ర మాని కి ఎ.సి.శ్రీ లక్ష్మి అధ్యక్ష త వహించారు.ఈ సం దర్భంగా ఎమ్మెల్యే రా మకృష్ణారెడ్డి మాట్లా డుతూమహిళల అభివృద్ధే రాష్ట్రాభివృ ద్ధిఅని మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మహిళలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారన్నారు. కులమతవర్గ విచక్షణ లేకుండా పార్టీలకు అతీతంగా ఆర్థికంగా గాసామాజికంగా ,రాజకీయకంగా ఎదగడానికి ఆయన కృషి మరువలే నిదన్నారు. ప్రతి సంక్షే మ పథకాలు మహిళ లకు అందేలాచూస్తు న్నారన్నారు. చిన్న చి న్న లోపాలువున్న వాటిని సంబందిత అధికారులతో మాట్లా డి సరి ఆపథకం అందే లా చర్యలు తీసుకుం టూన్నామన్నారు వివిధ రకాల జీవనో పాధి కల్పించుటకు ప్రభుత్వం రూ.786 72కోట్ల రూపాయలు వెచ్చించిందన్నారు.58మంది ల బ్ధిదారుల కు నాటుసా రాయిఅరి కట్టేందుకు ప్రత్యామ్నా య జీవనో పాధుల రుణాల క్రింద రూ.58లక్షలచెక్ ను అం దజేశారు. అదే విధం గా 310మంది లబ్ధిదా రులకు స్త్రీ నిధి జీవనో పాధుల రుణాల క్రింద రూ.1.43,లక్షల రూపా యల చెక్ లను పిఆర్కె అందించారు.117మం దికి ఒక్కొక్క రి రూ.7, 500/-లఖరీదు చేసే కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. వాయిదాల పద్ధతిలోతీర్చుకొనేందుకు ప్రభుత్వం అవకాశం ఇచ్చిందన్నారు.లింగ వివక్షత ఇకతగదు అనేనినాదంతో ర్యాలీ నిర్వహించారు ప్రతిఒక్కరు మరల వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని, ఎమ్మెల్యే పిఆర్కె ను గెలిపించు కోవాలని యంపిపి లు.జడ్పీటీసీ లు తమ ప్రసంగించాలలో కోరారు. తొలుత పిఆర్కె కు ఉన్నతాధి కారులు. నాయకులు ఘనంగా స్వాగతం పలికారు.వివిధ రకాల స్టాల్స్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంబించారు. పర్యవరణ పరిరక్షణ కోసం మొక్క లను నాటారు. జీవనోపాధి కోసం ఇచ్చిన ఆటో లను ,గేదెలను.గొర్రెలను, ట్రాక్టర్ లనుఐదు మండలాలనుండి ఏర్పాటు చేసిన వివిధ రకాల స్టాల్స్ దర్శించి వాటిని గురించి అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో డిఆర్డిఏ పిడి బాలునాయక్ ,డియల్ డిఒ.గబ్రు నాయక్,యంపిపి యేచూరి సాయి శంకర్, జడ్పీటీసీ శెట్టి పల్లి యలమంద,దుర్గి వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ వెలి దం డి గోపాల్ , జిల్లా స్థా యి అధికారులు నియోజకవర్గ , మం డల స్థాయి అధికారు లు , ఎపియం లు స ర్పంచ్ లు ,యం పిటిసి లు. సిసిలు. డియం జి లు సచివాల యంస్టా ఫ్ ,స్వయం సహాయక సంఘ సభ్యులు. విఒ ఎ లు. పార్టీ కార్యక ర్తలు. అభిమానులు పాల్గొన్నారు.

## పోలీసులు నాకా బంద్

**సి. ఐ. ఎస్. ఐ. తనిఖీలు**



మనుబోలు. చెన్నై కలకత్తా 16 నెంబర్ జాతీయ రహదారిపై కాగితాల పూరురోడ్డు వద్ద మంగళవారం ఉదయం నుండి పోలీసులు తనిఖీలు చేపట్టారు. తిరుపతిలో ప్రతిపక్ష పార్టీ నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమంలో సర్పంచులు వెళుతున్న సంగతి తెలిసిందే. సిఐ సంగమేశ్వర రావు. ఎస్సై ముత్యాలరావు. వెంకటాచలం ఎస్ఐ తనిఖీలు చేపట్టారు..

# యన్.టి.ఆర్.జిల్లా పార్స్ అడ్వైజరీ కమిటీ ఏర్పాటు



(మొదటి పేజీ తరువాయి)

రాజకీయ బానిసత్వం నుండి విముక్తి పొంది, స్వేచ్ఛాయుతమైన పరిపాలనలో మనం జీవించాలంటే మనకు రాజకీయ అధికారం అవసరమని,అందుకు వివిధ సామాజిక వర్గాలలో వున్న





మనలాంటి నాయకులుము అందరం కలసి బహుజన రాజ్యాధికారం సాధించాలని పిలుపు నిచ్చారు.జడ్జీ లు దేవుళ్ళు అయితే లాయర్లు పూజారులా అని కురగంటి హనుమంతురావు ప్రశ్నించారు.న్యాయ వరమైన విషయాలులో కోర్టు లలోఎంతవరకు పేదలకు అందవలసిన న్యాయం అందుతుందని, ఫూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి'' ఆశయాలు,,బహుజన రాజ్యాధికార ఆవశ్యకత, రాజ్యాంగం ముఖ్యఉద్దేశ్యం.మ్నెదలగు అంశాల పై కురగంటి హనుమంతురావు సామాజిక చైతన్య గీతాలు వినిపించారు.

యన్.టి.ఆర్.జిల్లా పార్స్ అడ్వైజరీ కమిటీ సభ్యులు

1,తట్టి.అర్జున రావు, 2,గాడిపర్తి.ధన్వంతరరావు., 3,యస్.కె.అబ్దుల్ రజాక్.,4,యమ్.ఎ.రజాక్., 5,సి.హెచ్.సాంబశివరావు. , 6,గుంటుపల్లి.ఉమామహేశ్వరరావు ,7,దాసరి.కేశవరావు. ,8,జిక్కా.గురుమూర్తి. 9,నరసింహరావు,10,పిక్కిలి.గోపాల్. వీరిని అడ్వైజరీ కమిటీ సభ్యులు గా నియమించినట్లు పార్స్ నేషనల్ ఛైర్మన్ డాక్టర్ కటికల .శివభాగ్యారావు తెలిపారు.ఈ సందర్భంగా పార్స్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన ,విజయ విద్యా సంస్థల చైర్మన్ తట్టి అర్జునరావు ను ఫూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి నేషనల్ కన్వీనర్ కె శివ భాగ్య రావు, ఏపీ స్టేట్ ఇన్చార్జి గూడూరు సీతామహాలక్ష్మి, స్టేట్ కోఆర్డినేటర్ నమ్మి అప్పారావు తదితరులు అభినందనలు తెలిపారు..ఈ కార్యక్రమం లో జె.బి.రాజు,పార్స్ ఎ.పి.ఇన్ చార్జ్ గూడూరి సీతామహాలక్ష్మీ,పార్స్ స్టేట్ సెక్రటరీ నమ్మి.అప్పారావు, విజయా మెడికల్ ఇన్ స్టూటస్ డైరక్టర్ తట్టి.అర్జున రావు,మీడియా ఎ.పి.ఇన్ చార్జ్ గురజాల. శ్రీనివాసరావు, పార్స్ ఎ.పి.యన్.జి.ఒ.కార్యదర్శి పిల్లి.రాజు.బి.సి నాయకులు గాడిపర్తి.ధన్వంతరీ,అబ్దుల్ రజాక్,దానాగౌడ్,హనుమంతరావు,గంగాధర్,సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.













## సైడ్ డ్రైనేజీ నందు పూడికలు తీయించిన పంచాయతీ కార్యదర్శి పి అరుణ ప్రియా



ప్రజాపాలన ప్రతినిధి (నవంబర్29): పల్నాడు జిల్లా,నకరికల్లు మండల కేంద్రమైన నకరికల్లు లో పంచాయతీ ఆఫీస్ దగ్గర నుండి మునుసూపు బజార్ ఐదు బొమ్మల సెంటర్ వరకు పూడికలు తీయించే కార్యక్రమం జరుగుతుందని పంచాయతీ కార్యదర్శి పి అరుణప్రియ తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూసర్పంచ్ పరస అంజమ్మ ఆధ్వర్యంలో నకరికల్లు గ్రామ పంచాయతీ పరిధిలో రోడ్డు కు ఇరువైపులా జంగిల్ క్లియరెన్స్ మరియు డ్రెయిన్లు నందు పూడికలు తీయించడం జరుగుతుంది అని పూడికలు తీయించి బ్లీసింగ్ చల్లడం జరుగుతుందని ఆమె అన్నారు అదేవిధంగా గ్రామంలో అన్ని బజార్లలో పూడికలు బ్లీచింగ్ ఇంకా వీధి స్తంభాలను గుర్తించి వాటి వీధిలైట్లు వేయటం జరుగుతుందని గ్రామంలో ఇంకేమన్నా పంచాయతీకి సంబంధించిన పని ఉంటే మా పంచాయతీ ఆఫీస్ వద్దకు వచ్చి తెలియపరచాలని ఆమె అన్నారు.

## రొంపిచర్ల పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన డి.ఎస్.పి




రొంపిచర్ల ప్రజాపాలన ప్రతినిధి (నవంబర్29):పల్నాడు జిల్లా,రొంపిచర్ల మండలం స్దానిక పోలీస్ స్టేషన్ ను మంగళవారం నరసరావుపేట డిఎస్పీ కె.విజయభాస్కర్ తనిఖీ చేశారు. స్టేషన్ లో రికార్డులను, సిబ్బంది పనితీరును పరిశీలించి తగు సూచనలు చేశారు. విధినిర్వహణలో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు. ఈ సందర్భంగా డిఎస్పీ విజయభాస్కర్ మాట్లాడుతూ వార్షిక తనిఖీలో భాగంగా ఈ స్టేషన్ ను తనిఖీ చేశామని అన్నారు. పెండింగ్ లో ఉన్న కేసులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. సిబ్బంది పనితీరును ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. తొలుత పోలీసుల నుండి గౌరవవందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట రూరల్ సిఐ భక్తవత్సల్ రెడ్డి, ఎస్.ఐ సురేష్ బాబు, పోలీసులు పాల్గొన్నారు.

## ఉన్నతమైన సమాజంలో యువత భాగస్వామ్యం కావాలి.. : శాసన మండలి సభ్యులు లేళ్ళ అప్పిరెడ్డి







గుంటూరు, ప్రజాపాలన ప్రతినిధి: ఆపద లలో,ప్రమాదాలు జరిగినప్పుడు రక్తం అవసరం అవుతుందని,లక్షలాది మంది ఆ సమయం లో తగిన రక్తం దొరకక ఎక్కువ మరణాలు సంభవిస్తున్నాయి అని దీనికి ప్రతిఒక్కరూ ముందుకు వచ్చి బ్లడ్ ఇవ్వాల్సిన ఆవశ్యకత ఉందని శాసన మండలి సభ్యులు,రాష్ట్ర వైస్సార్ పార్టీ నాయకులు లేళ్ళ అప్పిరెడ్డి పేర్కొన్నారు మంగళ వారం నాడు ఏసి కాలేజ్ ఆఫ్ లా,గుంటూరు జిజీహెచ్ సంయుక్తంగా కళాశాల ప్రాంగణం లో నిర్వహించిన మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.లేళ్ళ అప్పిరెడ్డి తన ప్రసంగం లో ప్రధానం గా నేటి యువత మంచి సమాజం లో భాగస్వామ్యం కావాలని పేర్కొన్నారు.మరో ముఖ్య అతిధి జిజిహెచ్ సూపర్డెంట్ డాక్టర్ ప్రభావతి మాట్లాడుతూ...వివిధ స్వచ్ఛంద సంస్థలు,సేవా సంస్థలు బ్లడ్ బ్యాంక్ క్యాంప్ లు నిరంతరం నిర్వహించి ఇతరులు కు మరో ప్రాణం పోయాలని కోరారు.ఈ బ్లడ్ డొనేషన్ కార్యక్రమం లో ఏసి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ గురవయ్య,మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఏ సురేష్ కుమార్, బ్లడ్ బ్యాంక్ కౌన్సిలర్ ఏవ్యేస్ రెడ్డి, ఎన్ శివశంకర్,స్నేహ గ్రూప్ సంస్థ నిర్వాహకురాలు గద్దె రత్న శ్రీ,స్టాఫ్ నర్సులు పాల్గొని విజయవంతం చేశారు.దాదాపుగా బ్లడ్ డొనేషన్ క్యాంప్ లో 53 మంది పైగా పాల్గొని బ్లడ్ ను ఇవ్వటం జరిగింది.హెచ్ డీ ఎఫ్సి బ్యాంక్ ఈ సందర్భంగా బ్లడ్ ఇచ్చిన ప్రతి ఒక్కరికీ పెన్ ను ఉచితంగా ఏరియా ఆపరేషన్ మెనేజర్ కె. శ్రీనివాసరావు అందించారు

## ఘనంగా ఎస్వీఎస్ తనయుడు సుధీర్ బాబు 32వ జయంతి వేడుకలు



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి.:కాకినాడ జిల్లా జగ్గంపేట రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎస్వీఎస్ అప్పలరాజు తనయుడు ఎస్ వి సుధీర్ బాబు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా గోకవరం రోడ్డులో గల సుబ్రహ్మణ్య స్వామి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం సుధీర్ బాబు విగ్రహం వద్ద పూలమాలతో అంజలి ఘటించారు. అనంతరం సుబ్రహ్మణ్యస్వామి గుడి వద్ద భక్తులకు చక్కెర పొంగలి పులిహోర ప్రసాదం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు వేములకొండ జోగారావు మాట్లాడుతూ మా మిత్రులు అప్పలరాజు తనయుడు మాకు దూరమై ఐదు సంవత్సరాలు గడిచిన ఆయన జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ ప్రతి సంవత్సరం వర్ధంతి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని అనేక సేవా కార్యక్రమాలు క్రికెట్ పోటీలు వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, వేములకొండ జోగారావు, సాంబత్తుల చంద్రశేఖర్, వైభోగుల కొండబాబు యాదవ్, కొత్త నాగ పండు, ఈర్పిన శ్రీను, సంగిరెడ్డి రమేష్, వంటి పల్లి పెద్దకాపు, పిండే శ్రీను, సాంబతుల రాజేష్, కింగం ప్రకాశం, నీలం రాము, కోదాడ గోవిందరావు, కొల్లు సతీష్ కింగం బుజ్జి, తిప్పన శ్రీనివాస్, సారిపల్లి రాజు యాదవ్ ఎస్వీఎస్ అభిమానులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బాపట్ల పట్టణంలోని ప్యాడిసన్ పేట జగనన్న కాలనీ లేఔట్ ను పరిశీలిస్తున్న సిపిఐ నాయకులు



బాపట్ల జిల్లా ప్రజాపాలన నవంబర్ 29.కాలినిలలో అధికారులు ఎటువంటి సదుపాయాలు కల్పించకుండా ప్రజలను గృహాలు నిర్మించాలని ఒత్తిడి చేయడం పద్ధతి కాదు. సదుపాయాలు కల్పించడానికి ప్రభుత్వం వద్దే డబ్బులు లేకపోతే, సరైన రోడ్లో వసతి లేని జగనన్న కాలనీలో ప్రజలు ఎలా త్వర త్వరగా ఇల్లు నిర్మించుకోగలరు బాపట్ల ఉన్న జగనన్న కాలనీ నిరుపేద కుటుంబానికి స్థలాలు ఇచ్చేమని అధికారులు తెలిపారు అలాంటప్పుడు పేద ప్రజలదగ్గర,డబ్బులుఎలాఉంటాయి.అధికారులు ప్రజలపై ఒత్తిడి చేయడం పద్ధతి కాదని సీపిఐ నాయకులు తెలియజేశారు.

## ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని పారద్రోలదాం



పల్నాడు జిల్లా . వినుకొండ . నవంబర్ 29 (ప్రజా పాలన ప్రతినిధి): ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని పారదొరాలని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు వినుకొండ మాజీ అధ్యక్షులు జీవీ ఆంజనేయులు అన్నారు. వంగళవారం వినుకొండలో 16 17 వార్డులలో బాధ్యుల బాధ్యులు కార్యక్రమానికి పాల్గొన్నారు ఈ సందర్భంగా జీవి ఆంజనేయులు మాట్లాడుతూ వివిధ రకాల పన్నులు విధించి రాష్ట్రంలోని ప్రతి ఇంటి నుండి లక్ష రూపాయలు జగన్ రెడ్డి ప్రభుత్వం దోచుకుంటుందని, ఇటువంటి ప్రజా వ్యతిరేక పాలనను ప్రజలు తరిమికొట్టాలని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీ.వీ.ఆంజనేయులు అన్నారు. పట్టణంలోని 16 మరియు 17 వార్డులో కొండమెట్ల కిందిగల వినాయకుడి గుడి వద్ద నుండి ప్రారంభమైన బాదుడే బాదుడే కార్యక్రమం పట్టణం పార్టీ అధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించగా జి.వి.ఆంజనేయులు హాజరై ఇంటింటికి తిరిగి వైసిపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు ఇంకా ఈ కార్యక్రమములో పట్టణ మరియు నియోజకవర్గ టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## కుమారదేవం హరహర క్షేత్రం లో షష్టి మహోత్సవము



తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు మండలం కుమారదేవం లో హరిహర క్షేత్రం లో వల్లీ సమేత దేవసేన సుబ్రహ్మణ్యం స్వామి వారి షష్ఠి మహోత్సవం గనంగా జరిగింది వేకువజాము నుండి స్వామివారి దర్శనానికి భక్తులు పోటెత్తారు ఆలయం ప్రధాన అర్చకులు వెలవలపల్లి నరసింహమూర్తి,కేదార్, శివ లు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# రాజ్యాంగపరమైన హక్కులు జగన్ పాలనలో నిలువునా తగలబడి పోతున్నాయి

## తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు తిరుమలశెట్టి శ్రీను



బాపట్ల జిల్లా ప్రజాపాలన నవంబర్.29.:తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశానుసారం బాపట్ల పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఏలూరి సాంబశివరావు, బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ గార్ల పిలుపు మేరకు ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎస్టీ ల మీద జరుగుతున్న దాడులు ,అన్యాయలను ఖండిస్తూ బాపట్ల పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు తిరుమలశెట్టి శ్రీను మరియు ఏడూ నియోజకవర్గాల ఎస్టీ సెల్ అధ్యక్షులు బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన తెలుగుదేశం పార్టీ నాయకుల వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గిరిజనుల ప్రాథమిక హక్కులు హరించే విధంగా, ఎస్టీ లను అణచివేసే ధోరణితో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన చేస్తున్నారు. అందరికి సమాన హక్కులు ఉండేలా భారత రాజ్యాంగ నిర్మాత డా. బీ.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా దళిత,గిరిజన లకు సిద్ధించిన రాజ్యాంగపరమైన హక్కులు జగన్ పాలనలో నిలువునా తగలబడి పోతున్నాయి. ప్రజాస్వామ్య బద్ధంగా వారికి అందాల్సిన ప్రయోజనాలు కూడా నేడు అందడం లేదు.నాడు టీడీపీ ప్రభుత్వం లో గిరిజనుల అభివృద్ధి కొరకు 18 రకాల సంక్షేమ పథకాలు అమలు చేశారు.వారికి రాజకీయంగా గుర్తింపు ఇస్తూ అనేక పదవులు కేటాయించారు.టీడీపీ హయాంలో 500 మంది జనాభా ఉన్న గిరిజన గూడలు, లంబడి తండాలు, చెంచు గూడలను ప్రత్యేక పంచాయతీ లుగా ఏర్పాటు చేసి చంద్రబాబు నాయుడు నిధులు ఇచ్చి వాటిని అభివృద్ధి చేశారు.తన పాదయాత్ర లో దళిత, గిరిజనులకు అనేక హామీలు ఇచ్చిన జగన్ రెడ్డి మోసపూరిత మాటలతో ఓట్లు వేయించుకుని తీరా అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో ఉన్న 32 లక్షల మంది గిరిజన ప్రజానీకానికి తీరని ద్రోహం చేశారు.కేంద్ర ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధి కోసం కేటాయించిన నిధులను కూడా తన స్వప్రయోజనాల కోసం నవరత్నాలకు మళ్లించుకొంటె ప్రశ్నించలేని పరిస్థితి లో ఎస్టీ కమిషన్ ఉండడం దురదృష్టం.గిరిజనులకు చేస్తున్న అన్యాయలను కప్పిపుచ్చుకునేందుకే జగన్ రెడ్డి కులాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు.గత నెలలో వైసీపీ ప్రభుత్వం %ఖూూ% అధికారి శామ్యూల్ ఆనంద్ గారి నేతృత్వంలో ఏకసభ్య కమిషన్ ని నియమించి బీసీ ఉప కులాలకు చెందిన బోయ, వాల్మీకి , బెంతు,ఒరియాలని ఎస్టీ లలో చేర్చే విధంగా తీసుకొచ్చిన జీఓ నెం 52 ను తక్షణమే రద్దు చేయాలని నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,రాష్ట్రంలో గిరిజనులు అందరికి న్యాయం జరగాలంటే మరలా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని, అందరం కలిసికట్టుగా ఓటు అనే ఆయుధంతో ఈ అరాచక వైసీపీ పాలనకు చరమగీతం పాడి వారికి తగిన బుద్ధి చెప్పాలని తెలుగుదేశం నాయకులు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బాపట్ల పార్లమెంట్ ఎస్టీ సెల్ నాయకులు ఘుక్కా పాల్ రాజ్,నంబూరి ఏడుకొండలు, కోమగిరి నాగేశ్వరరావు, అద్దూరి వెంకటేశ్వర్లు, ఇండ్ల శ్రీనివాసరావు, రామారి కుమార్, పొన్నదాసు వెంకటేశ్వర్లు, పొట్లూరి రాజశేఖర్, గోన రాంబాబు తదితరులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలందరికీ శ్రీ సుబ్రహ్మణ్య స్వామి షష్ఠి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి



తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు లోని 5వ వార్డు లో గల శ్రీ సుబ్రహ్మణ్య స్వామి ఆలయాన్ని హోంమంత్రి తానేటి వనిత దర్శించారు. శ్రీ సుబ్రహ్మణ్య షష్ఠి సందర్భంగా ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో హోంమంత్రి పాల్గొనడం జరిగింది. రాష్ట్ర ప్రజలందరికీ, కొవ్వూరు నియోజకవర్గ ప్రజలకు శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారి ఆశీస్సులు కలగాలని ప్రార్తించినట్లు హోంమంత్రి తెలిపారు. ఎక్కడ చూసినా శివాలయాలు, సుబ్రహ్మణ్య స్వామి ఆలయాలలో భక్తులు పోటెత్తి ఉన్నారని పేర్కొన్నారు. దేవుడి ఆశీస్సులతో ప్రతి కుటుంబం సంతోషంగా, ఆనందంగా ఉండాలని హోంమంత్రి తానేటి వనిత పేర్కొన్నారు.వివాహ వేడుకలు మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య వీరులపాడు నవంబర్ 29 ప్రజా పాలన ప్రతినిధిమం డలపరిధిలోకొణతాలపల్లి గ్రామం హరిజనవాడ నం దు మంగళవారం నాడు మధ్యాహ్నం నంద్రు డాక్టర్ బాబు కుమార్తె వివాహ వేడుకకుమాజీ శాసనస భ్యు రాలు తంగిరాల సౌమ్య హాజరై నూతన వధూవరు లను వారి కుటుంబసభ్యులతో కలిసి అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్య క్రమంలో తెదేపా నేతలు పాల్గొన్నారు.

## డబ్బులు ఇస్తే .... ఏ భూమి నైనా రిజిస్ట్రేషన్ రెడీ

### తప్పుడు సర్వే రిపోర్ట్ తో రిజిస్ట్రేషన్

### న్యాయం చేయాలని రమణమ్మ కలెక్టర్ కు ఫిర్యాదు




పల్నాడు జిల్లా. నరసరావుపేట .నవంబర్ 29 (ప్రజాపాలన ప్రతినిధి): తన భర్త శ్రీనివాస్ రెడ్డి అక్క కొండమ్మ తప్పుడు దస్తావేది సృష్టించి తమకున్న 80 సెంట్లు భూమిని తప్పు సర్వే రిపోర్టును తీసుకొని రిజిస్ట్రేషన్ చేస్తుందని రొంపిచర్ల మండలం గుడిపాడు కు చెందిన ఎర్రబోలు రమణమ్మ కలెక్టర్ కి ఫిర్యాదు చేసింది. సోమవారం స్పందన కార్యక్రమంలో పిడిఎం జిల్లా కార్యదర్శి జి రామకృష్ణ ఆధ్వర్యంలో కలెక్టర్ ను కలిసి తమకు జరిగిన అన్యాయాన్ని తెలిపింది ఈ సందర్భంగా రమణమ్మ మాట్లాడుతూ తమ భర్త అక్క అయిన కొండమ్మ 2021లో తప్పుడు సర్వే రిపోర్ట్ సృష్టించి నరసరావుపేట సబ్ రిజిస్టర్ ఆఫీసులో 11198/2021 సవరణ దస్తావెజ్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయించుకుని, మరల వారి కుమారులైన య ర్రబోలు నరసింహారెడ్డి , ప్రభాకర్ రెడ్డికి ,30-8-2022 న నరసరావుపేట ఆఫీసులో 21010/2022 రిజిస్ట్రేషన్ చేసి ఉన్నారు. సదరు తప్పుడు రిపోర్ట్ ఇచ్చిన సర్వే తగు చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో పిడిఎఫ్ జిల్లా కార్యదర్శి జి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తల మాల డేవిడ్ రాజు ప్రధమ వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ రావు



నందిగామ నవంబర్ 29 ప్రజాపాలన ప్రతినిధి పట్ట ణంలోని పాత బైపాస్ రోడ్ లో కాంగ్రెస్ పార్టీ నాయకు లు కీ"శే" తలమాల డేవిడ్ రాజు ప్రధమ వర్ధంతి కా ర్యక్రమంలో శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు పాల్గొని ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారుఅనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ కార్యక్ర మంలో స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## వివాహ వేడుకలో మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య





వీరులపాడు నవంబర్ 29 ప్రజా పాలన ప్రతినిధిమం డలపరిధిలోకొణతాలపల్లి గ్రామం హరిజనవాడ నం దు మంగళవారం నాడు మధ్యాహ్నం నంద్రు డాక్టర్ బాబు కుమార్తె వివాహ వేడుకకుమాజీ శాసనస భ్యు రాలు తంగిరాల సౌమ్య హాజరై నూతన వధూవరు లను వారి కుటుంబసభ్యులతో కలిసి అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్య క్రమంలో తెదేపా నేతలు పాల్గొన్నారు.



# ప్రజాపాలన


సంపాదకీయం

బుధవారం 30, నవంబరు 2022


## రైతే రాజు, రాజ్యాంగ రక్షణే లేదు!

అన్నదాతల ఆత్మహత్యలు ఆగేదెన్నడు? 1995 నుంచి 2020 వరకూ దేశ వ్యాప్తంగా మూడున్నర లక్షల మంది రైతులు బలవన్మరణాలకు పాల్పడ్డారు. ఇప్పటికీ ప్రతి సంవత్సరం 12,000 మందికి పైగా సొంత భూమి ఉన్న సన్న, చిన్నకారు రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కూలీలు, మహిళా రైతులు ఆత్మహత్యలు చేసుకుంటూనే ఉన్నారు. 'కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, రైతులకు నగదు బదిలీ సహా అనేక వ్యవసాయ రంగ పథకాలు అమలు చేస్తున్నాయిబీ ప్రధాన పంటలకు కనీస మద్దతు ధరలు ప్రకటిస్తున్నాయిబీ బ్యాంకుల నుంచి పంట రుణాలు ఇస్తున్నాయిబీ పంటల బీమా సదుపాయం కల్పిస్తున్నాయి.... అయినా రైతుల ఆత్మహత్యలు ఎందుకు కొనసాగుతున్నాయి?' అని చాలా మంది విస్మయం వ్యక్తం చేస్తుంటారు. నిజమే, వ్యవసాయ రంగంలో పలు పథకాలు అమలు అవుతున్నప్పటికీ, అవి రైతు జనావళికి చట్టబద్ధ హక్కుగా కాకుండా, ప్రభుత్వాల దయాదాక్షిణ్యాల మీద ఆధారపడి అమలవుతున్నాయి. పథకాల అమలుకు పాలకులు తమకు తోచినట్లు మార్గదర్శకాలు రూపొందిస్తున్నారు. సరైన అంచనా లేకుండా అతి తక్కువ బడ్జెట్ కేటాయిస్తున్నారు. కేటాయించిన బడ్జెట్ కూడా పూర్తిగా ఖర్చు పెట్టడం లేదు! వ్యవసాయ కుటుంబాలు ఎడతెగని సంక్షోభంలో కొనసాగడానికి అసలు కారణమేమిటో చెప్పమంటారా? భారత రాజ్యాంగం పరిధిలో రైతులకు ఒక్క చట్టబద్ధ హక్కూ లేకపోవడమే. ఇదొక నిష్ఠుర సత్యం. భారత స్వాతంత్ర్య స్వర్ణోత్సవాలు జరుపుకున్నాము. రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని ఆమోదించి 73 ఏళ్ళు గడచిపోయాయి. అయినా దేశంలో ప్రధాన స్రవంతిగా ఉన్న గ్రామీణ జనాభా కోసమూ, ముఖ్యంగా రైతుల కోసమూ రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా చట్టాలు రూపొందించాలని ఏ రాజకీయ పార్టీ, ప్రభుత్వమూ సంకల్పించడం లేదు. షెడ్యూల్ 7 ప్రకారం వ్యవసాయం రాష్ట్రాల పరిధిలో ఉన్నా ఏ రాష్ట్ర ప్రభుత్వమూ కూడా ఇందుకు పూనుకోలేదు. మరో వైపు ఎంపీలు, ఎమ్మెల్యేలు సహా వివిధ స్థాయిల ప్రజా ప్రతినిధులకు వేతనాలు, అలవెన్సులు, సౌకర్యాలు కూడా చట్టబద్ధంగా అందుతున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగులకు, ప్రభుత్వ రంగ పరిశ్రమల కార్మికులకు వేజ్ బోర్డులు, వేతన కమిషన్ లు, పని స్థలంలో సౌకర్యాలు, రకరకాల అలవెన్స్ లు, కరువు భత్యం లాంటివి నిర్దిష్ట కాలపరిమితిలో అమలు చేసేలా చట్టాలు, జీవోలు, నిబంధనలు ఉన్నాయి. ప్రైవేట్ పారిశ్రామిక, సేవా రంగాలలో కూడా కార్మికులకు కనీస వేతనం, సమాన పనికి సమాన వేతనం, పని గంటలు, సెలవులు, ప్రావిడెంట్ ఫండ్, గ్రాట్యుటీ, బోనస్ లాంటివి కార్మిక చట్టాలలో హక్కులుగా కల్పించారు. ప్రస్తుతం ఈ కార్మిక చట్టాల అమలు కూడా తిరోగమన దశలో ఉందన్నది వేరే చర్చ. పారిశ్రామిక వివాదాల పరిష్కారానికి, ఏదైనా సంస్థ దివాళా ప్రకటించడానికి కూడా నిర్దిష్ట చట్టాలు ఉన్నాయి. బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థలు తమ రుణాలను వసూలు చేసుకోవడానికి లేదా మాఫీ చేయడానికి కూడా అవసరమైన నిబంధనలు, మార్గదర్శకాలు ఉన్నాయి. కానీ గ్రామీణ ప్రజలకు మాత్రం సహజ వనరులపై హక్కులు ఇవ్వడానికి, సుస్థిర జీవనోపాధి కల్పనకు, కుటుంబాల ఆదాయ భద్రతకు, ఆరోగ్య పరిరక్షణకు ఎటువంటి చట్టబద్ధ హామీ లేదు. కనీసం ప్రభుత్వ సేవలు గ్రామీణ ప్రజలకు నిర్దిష్ట సమయంలో అందించేలా 'సిటిజెన్ రైట్స్' హక్కు కల్పిస్తూ చట్టమే లేదు. ఇప్పటికీ గ్రామీణ ప్రజలు ప్రభుత్వాల, అధికారుల దయ కోసం, పథకాల అమలు కోసం భిక్షగాళ్లుగా ఎదురు చూడాల్సిన పరిస్థితి. గ్రామీణ ప్రజలకు, రైతులకు రాజకీయ పార్టీలు ఇచ్చిన ఎన్నికల హామీలను అధికారంలోకి వచ్చాక అమలు చేయకుండా సంవత్సరాల పాటు కాలయాపన చేయవచ్చు. అయినా ప్రజలు న్యాయాన్ని కోరుతూ, హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కోర్టుకు కూడా వెళ్ళలేరు. వీటికి సంబంధించి గ్రామీణ ప్రజలకు, ముఖ్యంగా రైతులకు ఒక్క చట్టబద్ధ హక్కు కూడా లేకపోవడమే ఇందుకు ప్రధాన కారణం. వ్యవసాయాన్ని వృత్తిగా ఎంచుకున్న గ్రామీణ కుటుంబానికి సాగు భూమి హక్కుగా అందదు. దేశంలో మొత్తం సాగు భూములను జాతీయం చేయాలన్న బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రతిపాదనను అప్పటి రాజకీయ వ్యవస్థ ఆమోదించి ఉంటే, వ్యవసాయాన్ని వృత్తిగా ఎంచుకున్న కుటుంబాలకు సాగు భూమి అందుబాటులో ఉండేది. అయితే చరిత్ర అలా నడవలేదు. పంటల సాగుకు అవసరమైన నాణ్యమైన విత్తనం, చౌక ధరలకు రైతుకు హక్కుగా లభించదు. వ్యాపారులు, కంపెనీలు అమ్మే కల్తీ విత్తనాలు రైతులను దెబ్బ తీస్తే ఇప్పుడున్న రూల్స్ ప్రకారం రైతులు వినియోగదారుల ఫోరంలో ఫిర్యాదు చేసుకోవాలి. ఆ ఫోరం దగ్గరకు వెళ్ళే రైతుల సంఖ్య అతి తక్కువ. ఒకవేళ వెళ్ళి అక్కడ రైతు గెలిచినా, రైతుకు అందే పరిహారం రైతు ఫోరం చుట్టూ తిరగడానికి అయ్యే ఖర్చుకు కూడా సరిపోదు. రాష్ట్ర స్థాయిలో విత్తనం చుట్టూ ఉండే అన్ని రకాల సమస్యలను పట్టించుకునే విత్తన చట్టమే లేదు. వ్యవసాయానికి అవసరమైన పెట్టుబడి బ్యాంకుల నుంచి పంట రుణం రూపంలో సాగు చేసే రైతుకు తప్పకుండా అందాలన్న చట్టమే లేదు. ప్రస్తుతం ఈ ప్రక్రియ పూర్తిగా బ్యాంకు మేనేజర్ల దయాదాక్షిణ్యాల మీద ఆధారపడి నడుస్తున్నది. రాష్ట్ర స్థాయిలో ఎస్ఎల్‌బిసి స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకటించినా దానికి చట్టబద్ధత లేదు. కేవలం అదొక మార్గదర్శకం మాత్రమే. నిజానికి బ్యాంకులు క్షేత్ర పరిశీలన చేసి రైతు పొలంలో ఏ పంట వేశాడో చూసి ఆ పంటకు రుణం ఇవ్వాలి. ఈ మేరకు బ్యాంకులు రైతు నుంచి నిర్దిష్ట ఫీజు కూడా వసూలు చేస్తాయి. కానీ ప్రస్తుతం బ్యాంకులు, క్షేత్ర పరిశీలన చేయకుండానే కేవలం పట్టా పాస్ బుక్ ఆధారంగా భూమి యజమానులకు పంట రుణాలు ఇస్తున్నాయి. వాస్తవ సాగుదారులకు పంట రుణాలు ఇవ్వడం లేదు. ప్రకృతి వైపరీత్యాల వల్ల రైతులు పంటలు నష్ట పోయినప్పుడు, అధికారులు వెంటనే నష్టం అంచనా వేసి రైతుకు ఇన్ పుట్ సబ్సిడీ తప్పకుండా అందించాలన్న చట్టం లేదు. రాష్ట్ర ప్రభుత్వం 'దయ తలచి', నష్టపోయిన రైతుల వివరాలు సేకరించి, కేంద్రానికి ఉత్తరం రాసి, కేంద్రం మంజూరు చేసిన పరిహారం రైతుకు ఇవ్వాలనుకుంటే ఇస్తారు. రాష్ట్ర ప్రభుత్వం అనుకోకపోతే అది కూడా అందదు. కోర్టుకు వెళ్ళి రైతులకు అనుకూలంగా తీర్పు తెచ్చుకున్నా అమలు చేస్తుందన్న గ్యారంటీ లేదు. కోర్టు తీర్పు అమలు చేయకపోతే ప్రభుత్వ పెద్దలకు పడే శిక్ష కూడా లేదు. పంటల బీమా పథకాలు ప్రభుత్వాల ఇష్టాఇష్టాల మీద ఆధారపడి నడుస్తున్నాయి. అసలు అమలు చేయకపోయినా రైతులు అడగడానికి చట్టపరమైన వెసులుబాటు లేదు. రైతులు పండించిన పంటలకు కేంద్రం ప్రకటించే కనీస మద్దతు ధరలకు కూడా చట్టబద్ధత లేదు. అందుకే కేంద్రం పంటలను సేకరించిన సందర్భంలో తప్ప రైతులకు ఎంఎస్‌పి అందడం లేదు. వ్యాపారులు ఎంఎస్‌పి ఇవ్వకపోయినా, రైతులు కోర్టుకు వెళ్ళే హక్కు లేదు. వడ్డీ రాయితీ, విత్తన సబ్సిడీ, యంత్రీకరణ, రైతు బంధు, విద్యుత్ సబ్సిడీ లాంటి పథకాలను ప్రభుత్వాలు మధ్యలోనే ఆపేసినా, రైతులు నిలదీసి అడగడానికి లేదు. ప్రభుత్వాలు తమకు తోచిన విధంగా రూపొందించే జీవోలు, మార్గదర్శకాలు ప్రాతిపదికగా ఇవి అమలవుతాయి. రైతులకు హామీ ఇచ్చిన విధంగా పథకాలు కొనసాగించాలనీ, వాస్తవ సాగుదారులకు మాత్రమే ఏ ప్రభుత్వ సహాయమైనా అందించాలనీ ప్రభుత్వానికి ఆదేశమిచ్చే నిర్దిష్ట చట్టమేదీ లేకపోవడమే ఇందుకు కారణం.

# భారతీయతకు 'చరిత్ర' గ్రహణం



మొగల్ సామ్రాజ్యాధిపతులపై విజయం సాధించిన వారిలో అసోం మహావీరుడు ఒకరు ఉన్నారన్న విషయం ఎంత మందికి తెలుసు? లచిత్ బర్ఫుకన్ గురించి నేను ప్రస్తావిస్తున్నాను. అసోంలోని సరాయిఘాట్ వద్ద జరిగిన యుద్ధంలో ఔరంగజేబ్ నేతృత్వంలోని మొగల్ సేనను ఆయన నిలువరించి పలాయనం చిత్తగించేలా చేసిన లచిత్ ను మన చరిత్రకారులు సైతం విస్మరించారు. మన పాఠ్య పుస్తకాల్లో ఆయన గురించి చాలా కాలం వరకు ప్రస్తావన లేదు. ఆ మహావీరుడి గురించి పాఠ్య పుస్తకాల్లో నమోదు చేయాలని, లచిత్ దివస్ ను ఏటా నవంబర్ 24న జరుపుకుని ఆ రోజు సెలవు ప్రకటించాలని బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాతే నిర్ణయించారు. ఇదే విషయాన్ని గత వారం లచిత్ బర్ఫుకన్ 400వ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు. 'వలస పాలన హయాంలో భారత చరిత్రను వక్రీకరించారని, కొన్ని దశాబ్దాల పాటు మనలను దోపిడీ చేసిన, హింసించిన వారి గురించే చిత్రించారు కాని మన పోరాట యోధుల విజయాలు, త్యాగాలు, మన సంప్రదాయాల గురించి మన చరిత్రలో ప్రస్తావించలేదు' అని ప్రధానమంత్రి అన్నారు. స్వాతంత్ర్యానంతరం కూడా మన పాలకులు వలస వాద ఎజెండాను మార్చలేకపోయారని, మొగల్స్, బ్రిటిష్ వారు చెప్పిందే మనం నమోదు చేశామని ఆయన వాపోయారు. 'ఒక జాతి తన నిజమైన చరిత్ర గురించి తెలుసుకుని దాని అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకుని సరైన పంథాలో నడిచినప్పుడే భవిష్యత్ కు భవ్యమైన మార్గం ఏర్పడుతుందని' ప్రధానమంత్రి చెప్పిన మాటల్లో ఎంతో వాస్తవం ఉన్నది. మొగల్ చక్రవర్తులు, బ్రిటిష్ వారి కాలంలో ఎంతో మంది భారతీయులు మాతృభూమి కోసం తమ ప్రాణాలను త్యాగం చేశారు. వారి త్యాగాలను నమోదు చేసే విషయంలో మన చరిత్రకారులు, విద్యావేత్తలు పక్షపాతంతో వ్యవహరించారు. ఈ చరిత్రను తిరగరాసి వక్రీకరణలను తొలగించేందుకు బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ ప్రయత్నిస్తోంది. మన దేశంపై దాడులు చేసిన మొగల్ పాలకులను కీర్తించేందుకే ప్రస్తుత చరిత్ర పుస్తకాలు పరిమితమయ్యాయనిబీ మౌర్యులు, గుప్తులు, చోళులు, పాండ్యులు తదితర రాజులు నిర్వహించిన మహోన్నత పాత్ర గురించి అవి పెద్దగా ప్రస్తావించలేదని అనేకమంది చరిత్రకారులు పార్లమెంటరీ కమిటీకి తెలిపారు. బ్రిటిష్ వలస పాలనా కాలం నుంచే మన చరిత్ర ప్రారంభమయినట్లు చెప్పడం మన చరిత్రకారులకు అలవాటైపోయింది. 1200 సంవత్సరాల క్రితం జరిగిన దాడుల గురించి కూడా మనం చూడాల్సి ఉన్నది. భారత చరిత్ర అన్ని కాలాల్లో మన జాతీయ పోరాట యోధుల గురించి నిష్పాక్షిక ప్రస్తావన అవసరమని ఎన్.సి.ఆర్.టి మాజీ డైరెక్టర్ రాజ్ పుట్, భారతీయ శిక్షా మండలి ప్రతినిధులు సైతం అభిప్రాయపడ్డారు. దురదృష్టకరమేమంటే స్వాతంత్ర్యం తర్వాత కొన్ని దశాబ్దాల పాటు వామపక్షీయులు దేశంలోని అనేక సంస్థల్లో చొరబడి వారి సిద్ధాంతాలకు అనుగుణంగా పాఠ్యపుస్తకాలను ప్రభావితం చేసిన విషయం స్పష్టంగా కనపడుతోంది. చరిత్రలో ఏ పరిణామాన్ని చేర్చాలి, ఏ పరిణామాన్ని వదిలేయాలి, ఏ పరిణామానికి తక్కువ ప్రాధాన్య మీయాలన్న విషయంలో వీరు వ్యూహాత్మకంగా వ్యవహరించారు. అందుకే చరిత్రను నిష్పాక్షికంగా తిరగరాసే ప్రయత్నం ఇప్పుడు ప్రారంభమైంది. కేవలం పాఠ్యపుస్తకాల్లో సరైన చరిత్ర గురించి నమోదు చేస్తే సరిపోదు. ప్రజల మనసుల్లో చరిత్రకు సంబంధించిన వాస్తవాలు బలంగా నమోదు కావాలంటే ఆ నాటి వీరపురుషుల విగ్రహాలను, స్మారక మందిరాలను నిర్మించడం, సంబంధిత ప్రాంతాల, భవనాలను పేర్లను మార్చడం కూడా అవసరం. అందుకే బిర్సా ముండా, లచిత్ బర్ఫుకన్ నుంచి సుభాష్ చంద్రబోస్, సర్దార్ పటేల్ వంటి మహాపురుషుల విగ్రహాలను మోదీ ప్రభుత్వం నెలకొల్పింది. అంబేద్కర్ కు కాంగ్రెస్ హయాంలో జరిగిన అన్యాయాన్ని గమనించి ఆయనకు సముచిత స్థానం లభించేందుకు అనేక చర్యలు చేపట్టింది. మౌర్య సామ్రాజ్యం 137 సంవత్సరాలు, గుప్తుల సామ్రాజ్యం 230 సంవత్సరాలు, దక్షిణాదిన మూడు సామ్రాజ్యాలు బుద్ధుడి కాలం నుంచి దాదాపు 1500 సంవత్సరాలు సాగాయని మన చరిత్ర విద్యార్థులకు వివరంగా చెప్పారా? ఇంతెందుకు అసోంలో అహోం సామ్రాజ్యం 1228 నుంచి 1826 వరకు 598 సంవత్సరాలు సాగిందని, ఆ కాలంలో స్త్రీలు కూడా రాజ్యపాలనలో కీలక పాత్ర పోషించారని, బ్రిటిష్ సామ్రాజ్యవాదులు వారిని తుడిచిపెట్టారని మన విద్యార్థులకు ఆనాటి ఘటనల గురించి కళ్లకు కట్టినట్లు వివరించారా? 'భారతదేశంలో ఉన్నది మరెక్కడా లేదు, ఇక్కడ లేనిది కూడా మరెక్కడా లేదు' అని మహాభారతం ఉద్ఘోషించింది. మరి ఈ వేదభూమి గురించి, దాని అద్భుత సంస్కృతి గురించి మన చరిత్రకారులు ఎందుకు సమగ్రంగా వివరించలేదు? విశిష్టమైన, అఖండమైన, అద్వితీయమైన భారతీయ సంస్కృతి గురించి అర్థం చేసుకోకుండా భారతదేశ చరిత్రను విశ్లేషించడం సాధ్యమా? భారత స్వాతంత్ర్య పోరాట చరిత్రను కూడా సమగ్ర దృష్టితో అర్థం చేసుకోవాలి కాని ఒక సంకుచిత దృక్పథంతో కాదు. ఈ సందర్భంలో ఇటీవల రాహుల్ గాంధీ వీరసావర్కార్ గురించి చేసిన వ్యాఖ్యలు ఆయన హ్రస్వ దృష్టికి నిదర్శనం. ఒక కుటుంబ రాజకీయ ప్రయోజనాల రీత్యా మహాపురుషుల గురించి అంచనా వేయడం సరైంది కాదు. వీరసావర్కార్ విద్యార్థి దశలోనే పూణేలోని ఫెర్గూసన్ కళాశాలలో ఉండగా 'అభినవ్ భారత్ సొసైటీ' అనే సంస్థను ప్రారంభించారు. లండన్ లో ఉండగా విప్లవ పద్ధతుల్లో స్వాతంత్ర్యం సాధించేందుకు కృషిని ప్రారంభించారు. రాహుల్ ముత్తాత జవహర్ లాల్ నెహ్రూ రాజకీయాల్లో ప్రవేశించకముందే 1910లో వీరసావర్కార్ ను బ్రిటిష్ వారు అరెస్టు చేశారు. భారతదేశం తీసుకువస్తుండగా నౌకలోంచి దూకి పారిపోయే ప్రయత్నం చేసి అరెస్టు అయ్యారు. ఆయనకు 50 ఏళ్ల జైలు శిక్ష విధించి అండమాన్ కు పంపారు. వీరసావర్కార్ అండమాన్ నికోబార్ లోని సెల్యులార్ జైలులో 11 సంవత్సరాలు కఠిన కారాగార శిక్షను అనుభవించారు. దేశం కోసం ఆయన చేసిన త్యాగాలను సైద్ధాంతిక విభేదాల పేరిట రాహుల్ గాంధీ విమర్శించడం సరైనదా? నిజానికి బ్రిటిష్ వారితో స్నేహం చేసింది కాంగ్రెస్ నేతలే. 'మీరు భారతదేశాన్ని వదిలిపెట్టండి కాని మీ సైన్యాన్ని ఇక్కడే ఉంచండి' అని 1942లో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ వార్ధా సదస్సులో చేసిన తీర్మానాన్ని సావర్కార్ బహిరంగంగా విమర్శించడం వాస్తవం కాదా? భారత దేశాన్ని ముక్కలు చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకించి అఖండ భారత్ ఏర్పాటు చేయాలని ఆయన పిలుపునిచ్చిన విషయం సత్యం కాదా? బిజెపి చరిత్రను మత ప్రాతిపదికన చిత్రించాలనుకోవడం లేదు. చరిత్రను సమగ్రంగా చిత్రించాలని భావిస్తోంది. మొగల్ చక్రవర్తులు, బ్రిటిష్ వారు ఇరువురూ భారతదేశంపై ఇతర దేశాలనుంచి దండయాత్రలు చేసినవారే. వారిని ఎదుర్కొన్న భారత వీరుల త్యాగాలను నమోదు చేయాలని బిజెపి భావిస్తోంది. కాంగ్రెస్ నేతల త్యాగాలను సైతం బిజెపి విస్మరించడం లేదు. అదే సమయంలో అహోం యోధుడు లచిత్ బర్ఫుకన్ నుంచి వీరసావర్కార్ దాకా అందరి త్యాగాలను నేటి తరం తెలుసుకోవాలి. భారతీయతే బిజెపి నిజమైన సిద్ధాంతమన్న విషయం కుహనా మేధావుల ప్రభావంలో ఉన్న రాహుల్ గాంధీకి ఆయన జీవితకాలంలో అర్థం కాదు.

# సామాజిక ఉద్యమ పితామహుడు సమధర్మ వేగుచుక్క మహాత్మా పూలే



ఎందరో మేధావులకు నిలయం భారతదేశం. బానిసత్వంతో మగ్గుతున్న ఈ దేశం కోసం ఎంతో మంది ప్రాణ త్యాగం చేసిన సంగతి తెలిసిందే. అట్టడుగు వర్గాల కోసం, కులపిచ్చిని రూపుమాపేందుకు, అందరూ సమానులే అంటూ అగ్ర కులాలపై పోరాటం చేసిన మేధావులెందరో మన దేశంలో ఉన్నారు. వారిలో బుద్ధుడు, మహావీరుడు, కబీర్ దాస్, జ్యోతిరావు పూలే, మహాత్మాగాంధి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వంటి వారు ముందు వరుసలో ఉంటారు. వీరంతా నాటి సమాజ పురోగతి కోసం ఉద్యమిస్తూనే బ్రతికారు. వీరిలో నిమ్నకులం నుంచి పుట్టి ఎందరికో ఆదర్శంగా నిలిచిన ధీరుడు జ్యోతిరావు పూలే. "విద్య ద్వారా సముపార్జించిన టువంటి జ్ఞానం ఎవరి దగ్గర ఉంటుందో వారు ఈ విశ్వాన్ని శాసిస్తారు" అని 1848 వ సంవత్సరంలో మహాత్మా జ్యోతిబా పూలే చెప్పాడు. "ఉత్పత్తి సాధనాలు ఎవరికైతే అజమాయిషీ ఉంటుందో వారు ఈ ప్రపంచాన్ని శాసిస్తారు" అని కారల్ మార్క్స్ 1850 లో చెప్పారు. కానీ ప్రపంచ వ్యాప్తంగా మార్క్స్ కున్న ప్రచారం పూలేకు జరగలేదు. పుట్టింది వెనుకబడిన కులంలో అయినా దేశానికి దిశ నిర్దేశం చేసే స్థాయికి ఎదిగాడు మన జ్యోతిరావు పూలే. ఇంత టెక్నాలజీ, చదువులు వచ్చినా కానీ కులగజ్జితో జాలి, దయ లేకుండా ఈ రోజుల్లో కూడా ప్రాణాలు తీస్తున్న ఘటనలను ఎన్నో చూస్తూనే ఉన్నాం. అట్లాంటిది ఒక వర్గం ఇంకో వర్గంపై ఆధిపత్య పోరు చేస్తున్న సమయంలో పరిస్థితులను మనం ఊహించగలమా ?ఆ సమయంలో కూడా భయం కానీ , బెరుకు గానీ లేకుండా.. నిమ్న జాతికోసం దేనికైన తెగించేందుకు సిద్ధమైన మహోన్నత వ్యక్తి పూలే. ఆ రోజుల్లో నిమ్నకులాలను, బడుగు బలహీన వర్గాలను మనుషులుగా చూసేవారు కాదు. వారిని అడుగడుగున నిలువు దోపిడి చేస్తూ.. అవమానిస్తూ.. సమాజాన్ని తమ గుప్పెట్లో పెట్టుకునేవాళ్లు అగ్ర కులాలకు చెందిన కొంత మంది. అలాంటి అగ్రకులాలకు చెందిన మూరు?ల ఆటలకు అడ్డుకట్ట వేసేందుకు పూనుకున్నాడు మన పూలే. కులం పేరుతో పీడించబడుతున్న వారందరికి ఆయన ఓ దేవుడు. ఆ రోజుల్లో ఆచారాలు, సంప్రదాయాలు, ధర్మం, నీతి సూత్రాలు అంటూ సమాజాన్ని తమ గుప్పిట్లో పెట్టుకునే ప్రయత్నం అప్పటి బడా కులాలది. వారితో పోరాటం చేసి.. బడుగు, బలహీన వర్గాల్లో మార్పును తీసుకొచ్చాడు ఫూలే. జ్యోతిరావు గోవిందరావు పూలే అణచివేతకు గురైన బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఆత్మ స్థైర్యం కల్పించి వారి సాధికారత కోసం కృషి చేసిన మహనీయుడు. ప్రపంచానికే జ్యోతిరావు పూలే జీవితం ఆదర్శం అని చెప్పవచ్చు. పూలే విద్య వివక్ష, పేదరికం, ఆర్థిక అసమానత్వం నిర్మూలించడానికి ఎంతో కృషి చేశారు. కుల, మత రహిత సమాజ నిర్మాణానికి ఎనలేని కృషి చేశారు. సమాజం విద్యా పరంగా ఆర్థికంగా ఎదిగినప్పుడే అభివృద్ధి అవుతుందని ఆశించారు. సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధి కోసం పూలే పని చేశారు. జ్యోతిరావు పూలే మహారాష్ట్రలో పూణే జిల్లాలోని ఖానవలి ప్రాంతంలో 1827 ఏప్రిల్ 11న జన్మించారు. పూలే ప్రజల్లో వితంతు పునర్వివాహం గురించి చైతన్యం తీసుకొచ్చారు. పూలే 1864 గర్భస్రావ వ్యతిరేక కేంద్రాన్ని స్థాపించారు. ఈ కేంద్రం ద్వారా వితంతువులైన గర్భిణీ స్త్రీలకు ఆయన అండగా నిలిచారు. సమాజంలో కుల వివక్ష, అగ్రవర్ణాల ఆదిపత్య దోరణి, మూఢనమ్మకాలు పూర్తిగా తుడిచిపెట్టుకుపోవాలంటే మాత్రం అందరూ చదువు నేర్చుకోవాలని తెలుసుకున్నాడు. ముఖ్యంగా నిమ్నవర్గాల ప్రజలు చదువుకోవడం ఎంతో ముఖ్యమని గుర్తించాడు. అందులో స్త్రీల చదువు మరెంతో ముఖ్యమని అందరికి సూచించాడు. స్త్రీలు చదువుకున్నప్పుడే సామాజిక చైతన్యం జరుగుతుందని తెలిపాడు. దీనికోసం అనుకున్నదే తడవుగా పూణేలో మొట్ట మొదటి సారిగా నిమ్న జాతుల బాలికల కోసం స్కూలును ప్రారంభించారు. ఆ పాఠశాలే దేశంలో మొదటిది. కానీ నిమ్న కులాల బాలికలకు ఎవరూ చదువు చెప్పడానికి ముందుకు రాకపోవడంతో పూలే 1848 లో తన భార్య సావిత్రి బాయి ఫూలేకి చదువు నేర్పించి ఆమెను టీచర్ గా తీర్చి దిద్దారు. పూలే శూద్ర వర్ణాల్లో వివక్షకు గురవుతున్న కులాల గురించి పోరాడటంతో పాటు అగ్ర వర్ణ వితంతువుల పునర్వివాహం కోసం కృషి చేశారు. 'సేద్యగాని చర్మకోల', 'గులాం గిరి ' అనే గ్రంథాలను పూలే రచించారు. శూద్రులకు చదువు చెప్పించాల్సిన అవసరం ఉందని నివేదికలిచ్చి బ్రిటిష్ వారితో పాఠశాలలను ఏర్పాటు చేయించారు. 1872 లో ఒక బ్రాహ్మణ యువతికి పుట్టిన బిడ్డనే పూలే దంపతులు దత్తపుత్రునిగా స్వీకరించారు. బాలునికి యశ్వంత్ అని పేరు పెట్టారు. పూలే స్థాపించిన సత్యశోధక సమాజం . భగవంతుడికి భక్తుడికి మధ్య దళారీలుగా పురోహితులు ఉండవద్దని పిలుపునిచ్చింది. ఆ కాలంలోనే మునిసిపల్ కౌన్సిలర్‌గా ఎన్నికై ప్రజాప్రతినిధిగా కూడాసేవలందించారు. దీనబంధు అనే పత్రిక ద్వారా బీదల, కార్మికుల సమస్యలు సమాజానికి తెలిసేలా చేశారు. "నేను గొప్ప.. నువ్వు తక్కువ అన్న భేదాలు వద్దు, సమాజంలో అందరూ సమానులే.." అంటూ వెలుగెత్తి చాటిని వ్యక్తి ఫూలే. అట్టడుగువర్గాల అభివృద్ధే ధ్యేయంగా పోరాటం చేసిన పూలే నేటికీ ఎందరికో ఆదర్శం. అందుకే ఆయన విప్లవ స్ఫూర్తిని మహాత్మాగాంధీ, భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ వంటి వారు తమ గురువుగా ప్రకటించుకున్నారంటే ఆయన గొప్పదనం సులభంగా అర్థమవుతుంది. అలాంటి మహనీయున్ని నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాలి. ఇప్పటికీ కొనసాగుతున్న వివక్షను రూపుమాపేందుకు కృషి చేయాలి. ఇప్పటికీ వంచించ బడుతున్న అణగారిన వర్గాలకు జ్యోతిబా పూలే పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకోవాలి. ఫూలే అంటే యేడాదికి ఒక రోజు గుర్తు చేసుకునే పేరు కాదు. ప్రతి క్షణం సమాజ మార్పునకు కృషి చేసిన వ్యక్తని నేటి తరం అర్థం చేసుకోవాలి.

**డా యం. సురేష్ బాబు,**
**అధ్యక్షులు, గౌతమ బుద్ధ అభివృద్ధి సమాఖ్య.**

## బిసీఎం సభలో మహిళలకు అవమానం క్షమించరానిది'

**నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు**



పల్నాడు జిల్లా . నరసరావుపేట. నవంబర్ 29 (ప్రజా పాలన ప్రతినిధి. ): నవంబర్ 23 నరసాపురంలో సీఎం జగన్ రెడ్డి పాల్గొన్న సభలో మహిళలకు జరిగిన అవమానం క్షమించరానిది నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా??చదలవాడ అరవింద బాబు పేర్కొన్నారు.సీఎం సభకు వచ్చిన ముస్లిం మహిళలను నల్ల బురఖాలు తీసివేయాలని,ముస్లిం ఇతర మహిళలు కప్పుకున్న నల్ల చున్నీలను తీసివేయాలని అధికారులు నిబంధనలు పెట్టడం క్షమించరాని నేరమన్నారు.ఈ విధంగా ప్రవర్తించిన అధికారులను వెంటనే విధుల నుంచి తొలగించాలని,సీఎం రాష్ట్ర ప్రజలకు,మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం స్పందన కార్యక్రమంలో పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ కి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ నాయకులు షేక్ మీరవాలి,మన్నన్ షరీఫ్,జరీనా బేగం,నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షుడు మాబు,పట్టణ మైనార్టీ అధ్యక్షుడు బడే బాబు,మైనార్టీ నాయకులు చవపాటి సైదవాలి,మాదిన రసూల్,ఉమ్మర్,సయ్యద్ బాషా,మొహమ్మద్ రఫీ,నాగూర్,అక్బర్,టీడీపీ నాయకులు బండారుపల్లి విశ్వేశ్వరరావు,వెన్న బాలకోటి రెడ్డి,కడియం కోటి సుబ్బారావు,దాసరి ఉదయ్ శ్రీ,చల్లా సుబ్బారావు.

## సర్పంచుల విడుదలతో పాటు మా 12 పంచాయితీ డిమాండ్లను అమలు చేయాలి: సర్పంచ్ శాంతకుమారి సుబ్బారావు



అంబాజీపేట నవంబర్29 ప్రజాపాలన ప్రతినిధి. మంగళవారం ఉదయం 9 గంటలకు తిరుపతి నుండి తిరుమల వెళ్ళే మెట్ల మార్గం దగ్గర గ్రామాల అభివృద్ధికై సర్పంచుల సమర శంఖారావం పేరిట తమ డిమాండ్ ల సాధనకై చేపట్టిన కార్యక్రమాన్ని నిలుపుదల చేసి సర్పంచుల తో పాటు ఇతర నాయకులను వందలాది మంది పోలీసులు చుట్టుముట్టి బలవంతంగా అరెస్ట్ చెయ్యడం పై మండల సర్పంచుల సమైక్య కార్యదర్శి మాచవరం సర్పంచ్ నాగాబత్తుల శాంతకుమారి సుబ్బారావు మంగళవారం ఖండించారు. ప్రభుత్వం వెంటనే అరెస్ట్ చేసిన సర్పంచులను విడుదల చెయ్యాలని మా 12 డిమాండ్లు వెంటనే అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు. లేకుంటే రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించే వరకు ఉద్యమాన్ని ఉదృతం చేసి వివిధ ఆందోళన కార్యక్రమాలు పడతామని ఆమె రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## కంపెనీ భూముల పట్టాలు పంపిణీ



నరసాపురం, నవంబరు.29 ప్రజాపాలన ప్రతినిధి: దర్భరేవు కంపెనీ భూముల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నవంబర్ 21న నరసాపురంలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో లాంచనంగా ప్రారంభించారు. దీనికి కొనసాగింపుగా శనివారం నరసాపురం మండలం ధర్భరేవు గ్రామంలో 1,623 మంది రైతులకు1,754 ఎకరాల కంపెనీ భూముల రిజిస్ట్రేషన్ పత్రాలను జిల్లా కలెక్టరు పి ప్రశాంతి ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజుతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు మాట్లాడుతూ దీర్ఘకాలికంగా పెండింగులో ఉన్న ఖరీదైన భూములకు సర్వ హక్కులు ఇవ్వటంతో పాటు రిజిస్ట్రేషనుకు ఒక్క రూపాయి ఖర్చు లేకుండా రైతులకు పంపిణీ చేస్తున్నామని అన్నారు. చిన్న గ్రామంలో ఇన్ని ఏకరాల భూమి లబ్ధి దారులకు ఉచితంగా ఇవ్వడం రాష్ట్రంలో నరసాపురం నియోజకవర్గంలోనే జరగడం ముఖ్యమంత్రికి లబ్ధిదారుల మీద ఉన్న ప్రత్యేక అభిమానానికి తార్కాణమని అన్నారు. జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి మాట్లాడుతూ ఇక్కడి ప్రజలు, లబ్ధిదారులు ఎన్నో ఏళ్ల కోరిక నెరవేరిందని పెద్ద సంఖ్యలో భూమిహక్కు పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టరు జె వి మురళి, సబ్ కలెక్టరు ఎం. సూర్యతేజ, తహశీల్దారు ఎస్ఎం ఫాజిల్ , జెడ్.పి.టి.సి సభ్యులు బొక్కా రాధాకృష్ణ, ఎంపీపీ మైలాబత్తుల సోనీ, గ్రామ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## జిల్లాలో భూములు సర్వే జరిగే ప్రదేశాలలో ఇంజనీరింగ్ పట్టా పొందిన వారి సేవలు వినియోగించుకోవాలి: పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి



పల్నాడు జిల్లా. నరసరావుపేట. నవంబర్ 29 (ప్రజా పాలన ప్రతినిధి)జిల్లాలో భూముల రీ సర్వే జరుగుతున్న గ్రామాలలో సంబంధిత మండల రెవెన్యూ అధికారి, నగరపాలక కమిషనర్ మరియు ఎంపీడీవోలు సమన్వయంతో వార్డు, గ్రామ సచివాలయాలలో ఇంజనీరింగ్ పట్టా పొందిన వారిని గుర్తించి వారి సేవలను భూములు రీ సర్వేలో వినియోగించుకునేలా శిక్షణ నివ్వాలని జిల్లా కలెక్టర్ శివ శంకర్ లో తేటి అన్నారు. మంగళవారం ఉదయం స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని ఎస్.ఆర్. శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి మండల అధికారులు మున్సిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డు సచివాలయాలలో రోజువారి పనులు దెబ్బతినకుండా ఇంజనీరింగ్ పాసైన ఫంక్షనల్ అసిస్టెంట్లు, పంచాయతీ సెక్రటరీలు, వార్డ్ అసిస్టెంట్ ని గుర్తించి వారి సేవలను భూములు రీ సర్వేకు వినియోగించుకుని త్వరితగతిన రి-సర్వే పనులను పూర్తి చేయాలన్నారు. ఇంజనీరింగ్ పాస్ అయిన వారి జాబితాను సంబంధిత రెవిన్యూ డివిజన్ అధికారికి ఈరోజు సాయంత్రం లోపల అందించాలన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాల్లో వివిధ పనులకు అనుమతులు లభించినప్పటికీ పనులు ఇంకా కార్య రూపం దాల్చలేదని వెంటనే అన్ని పనులు మొదలు అయ్యేలా చూడాలన్నారు. మండల రెవెన్యూ అధికారులు వీలైనంతవరకు క్షేత్రస్థాయిలో భూముల రి సర్వే ప్రక్రియను పరిశీలించాలని అదేవిధంగా ఎప్పటికప్పుడు ప్రాంతాలవారీగా రైతులతో సంబంధిత గ్రామ సర్పంచులతో , ప్రజా ప్రతినిధులతో గ్రామ సభలు నిర్వహించి భూముల రి- సర్వే పనులపై వివరించాలన్నారు. ప్రతి సోమవారం నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమంలో ఎక్కువగా సివిల్ కు సంబంధించిన కేసులు వస్తున్నాయని వాటిని పరిష్కరించే విధంగా మండల రెవెన్యూ అధికారులు, రెవెన్యూ డివిజన్ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని నిర్దిష్ట విచారణ అనంతరం ఇరువర్గాలతో ప్రతి శనివారం ప్రజా కోర్టు నిర్వహించి సమస్యలను సాధ్యమైనంత మేర పరిష్కరించే విధంగా చూడాలన్నారు. ఒక వర్గానికి న్యాయం చేకూరేలా కాకుండా ప్రాథమిక ఆధారాలు దృష్టిలో పెట్టుకొని చర్యలు తీసుకోవాలన్నారు. దీనికి సంబంధించి నివేదికను నిర్దిష్ట ప్రొఫార్మాలో ఎప్పటికప్పుడు అందజేయాలన్నారు. వీలైనంతవరకు కేసులను పరిష్కరించే విధంగా చూడాలన్నారు. రానున్న రోజుల్లో చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలకు ప్రాధాన్యత పెరుగుతున్నందున దానిని దృష్టిలో ఉంచుకొని ఇంకనూ భూములు కేటాయించని సంపద తయారీ కేంద్రాలకు అవసరమైన భూములను త్వరితగతిన అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శ్రీ ఏ. శ్యాంప్రసాద్, డి ఎస్ డి ఓ మహాలక్ష్మి, ల్యాండ్ రికార్డ్స్ అధికారి నాగశేకర్, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఓబుల నాయుడు, ఏవో అనిల్ కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## మొండితోక బ్రదర్స్ పై నిప్పులు చెరిగిన మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ నవంబర్ 29 ప్రజా పాలన ప్రతినిధి: మొండితోక బ్రదర్స్ ఇటీవల కాలంలో నవనందిగామగా తయారు చేసే క్రమంలో వారు ప్రకటించిన వివిధ అం శాలపై మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఒక ప్రకట నలో మాట్లాడుతూ వారు చేసిన అభివృద్ధిపై నిప్పు లు చెరిగారుఎన్నికలు వస్తున్నాయి కదా నియోజక వర్గ ప్రజల్ని మరి ఒకసారి మోసం చేసే మీ కుట్రను నియోజకవర్గ ప్రజలు త్వరలోనే తిప్పి కొట్టనున్నార న్నారునందిగామలో ఖాళీ స్థలాలు కనుమరుగు కా వడమేనా మీరు సాధించిన అభివృద్ధని దుయ బ ట్టారుఈ ప్రాంతంలో కొండలకు గుండ్లు కొట్టి, కోట్లు కొ ల్లగొట్టడ మేనా మీరు సాధించిన అభివృద్ధనిఎద్దేవా చేశారుఎన్నికల హామీలలో భాగంగా 2018వ సంవ త్సరం నందిగామ నగర పంచాయతీ రామకృష్ణ ప్లా జాలో నియోజకవర్గ విలేకరుల సమావేశం నిర్వహిం చి అధికారంలోకి రాగానే ప్రతి ఒక్క జర్నలిస్టుకు నివా సయోగ్యమైన ఇంటి స్థలాలను అధికారికంగా ఇస్తా మని చెప్పడం వాస్తవం కాదా లేని పక్షంలో తమ సొం త నిధులతో అయినా ప్రతి ఒక్క జర్నలిస్టుకు ఇళ్ల పట్టా ఇప్పిస్తానని హామీ ఇవ్వడం నిజమా కాదా?అని ప్రశ్నించారురోడ్ల పై పడ్డ గుంతలతో ప్రయాణికుల ఒళ్ళు హూనం అవుతున్నా,కనీసం గుంతలు పూడ్చ లేని మీ నిస్సహాయతా మీరు చేస్తున్న అభివృద్ధిగత మా తెలుగుదేశ ప్రభుత్వ హయాములో అన్నిచోట్ల బీ టీ రోడ్లు, గ్రామనగ్రామన/వార్డుల నందు 95 శాతం సిమెంటు రోడ్లను పూర్తి చేశాము ఈ పనులన్నీ చేసిన మాదా అభివృద్ధి, మీదా? ఏదో విగ్రహాలను సేవ చేసి నంత మాత్రాన అభివృద్ధి అయిపోదనిహితవుపలికా రు పట్టణ గాంధీ సెంటర్ నందు విగ్రహాల విషయంలో తెలుగుదేశం పార్టీ స్పష్టంగా తెలియజేస్తున్న విష యం ఆనాడు, ఈనాడు, ఏనాడైనా విగ్రహాల అభివృ ద్ధి మొదట వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహంతోనే మొ దలుపెట్టండన్నారుమీ కథ క్లైమాక్స్ కి వచ్చింది నం దిగామ నియోజకవర్గంలో మీ బొమ్మ రివర్స్ త్వరలో నే నవ నందిగామ నిర్మాతలనీ చెప్పుకునే మీకు ది మ్మతిరిగేలా నియోజకవర్గ ప్రజానీకం ఓటు అనే ఆ యుధంతో తగిన బుద్ధి చెప్పనున్నారని చురకలు అం టించారు.

## లోకేష్ పాదయాత్రను అడ్డుకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయి

**టిడిపి రాష్ట్ర కార్యదర్శి నల్లపాటి రామచంద్ర ప్రసాద్ (రాము)**



పల్నాడు జిల్లా. నరసరావుపేట నవంబర్ 29. ప్రజా పాలన ప్రతినిధి.: లోకేష్ పాదయాత్రను అడ్డుకుంటే ఆటంకాలు సృష్టించిన తీవ్ర పరిణామాలు ఉంటాయని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నల్లపాటి రామచంద్ర ప్రసాద్ అన్నారు.మంగళవారం తమ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా నల్లపాటి రాము మాట్లాడుతూ చేసిన పాపాలకు జైలు శిక్ష తప్పదని గ్రహించే -వైసీపీ నేతలు రాష్ట్రంలో అరాచకాలకు పాల్పడుతున్నారని అన్నారు. లోకేష్ పాదయాత్ర కి అడ్డంకులు సృష్టిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని , సీఎం జగన్ కి ఉన్న మెంటాలిటీయే రాష్ట్రంలో ఉన్న వైసీపీ నేతలు అందరికి వచ్చింది, సొంత బాబాయ్ హత్య కేసుని ఈ రాష్ట్రంలో విచారణ జరగకుండా సీఎం జగన్ అడ్డుకోవడం సిగ్గుచేటని అన్నారు.లివివేకానంద రెడ్డి హత్య కేసు విచారణ జరక్కుండా సీబీఐ అధికారులని వేదించారుసీనియర్ జర్నలిస్టులపై కావాలనే %ఎఎఎఅ% కేసులు పెడుతూ వాళ్ళ నోరు నొక్కే ప్రయత్నం చేస్తున్నార ని, ఎన్ని ఆటంకాలు సృష్టించిన చంద్రబాబుకి ఆధరన పెరుగుతూనే ఉంటుంది.లిరైతులను నట్టేట ముంచిన పార్టీ వైసీపీలిటీడీపీ నేతలపై తప్పుడు కేసులు పెడుతున్న పోలీసులు ఒళ్ళు దగ్గర పెట్టుకోవాలి వైసీపీ ప్రభుత్వం శాశ్వతం కాదని పోలీసులు గుర్తుంచుకొవాలని అన్నారు. మూడున్నర సంవత్సరాల్లో రాష్ట్రంలో ఏమి జరుగుతుందో ప్రజల గమనిస్తున్నారని అన్నారు. కోడి కత్తి కేసు ఏమైందో తెలియదు అని ఆ కేసును ఎన్నికల్లో ఉపయోగించుకున్నాడని అన్నారు .సిబిఐ అంటే జగన్ భయపడుతున్నాడని అన్నారు. రాష్ట్రంలో 175 సీట్లు వస్తాయని జగన్ మోహన్ రెడ్డి చెబుతున్నాడని జగన్మోహన్ రెడ్డికి ధైర్యం ఉంటే వెంటనే ఎలక్షన్లకు రావాలని అన్నారు. కుప్పం నియోజకవర్గం కాదు పులివెందుల నియోజకవర్గంలో వైసిపి వస్తుందో లేదో తెలుసుకోవాలని అన్నారు .ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం పార్టీకి ఆదరణ పెరిగిందని చంద్రబాబు ఏ జిల్లాలో మీటింగ్ పెడితే ఆ జిల్లాలో స్వచ్ఛందంగా లక్షలదిమంది కార్యకర్తలు పాల్గొన్నారు రాము అన్నారు.

## అంబాజీపేట ఏఎంసి చైర్మన్‌గా వెంకటరాజు నియామకం



అయినవిల్లి నవంబర్29, ప్రజాపాలన ప్రతినిధి.:అంబేద్కర్ కోనసీమ జిల్లా పి. గన్నవరం నియోజకవర్గం అంబాజీపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ గా అయినవిల్లి మండలం మాగాం గ్రామానికి చెందిన వేటుకూరి వెంకటరాజు నియమితులయ్యారు. ఈ మేరకు ఈరోజు మంగళవారం మధ్యాహ్నం ప్రభుత్వం నుంచి నియామక ఉత్తర్వులు అందినట్లు ఆయన తెలిపారు. వైస్ చైర్మన్ గా అంబాజీపేట మండలం మాచవరం గ్రామానికి చెందిన నాగవరపు నాగరాజు, గౌరవ చైర్మన్ గా స్థానిక ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు వ్యవహరిస్తారు. అంబాజీపేట ఏఎంసీ చైర్మన్ గా అవకాశం ఇచ్చినందుకు శాసనసభ్యులు కొండేటి చిట్టిబాబుకు, మరియు రాష్ట్ర మంత్రి పినిపే విశ్వరూప్ కు వెంకటరాజు, శివ రాజులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## తేజ డివిఆర్ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకల్లో ఎమ్మెల్యే మొండితోక జగన్‌మోహన్ రావు, ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్



నందిగామ నవంబర్ 29 ప్రజా పాలన ప్రతినిధి పట్ట ణంలోని తేజా డివిఆర్ కళాశాలలో మంగళవారం నిర్వహించిన ప్రెషర్స్ డే మరియు యూత్ ఫెస్టివల్ వేడుకల్లో శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు, శాసనమండలి సభ్యులు డాక్టర్ మొం డితోక అరుణ్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొ న్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ మాట్లాడుతూ కళాశాలలో సీనియర్ విద్యార్థులు ,జూనియర్ విద్యార్థులకు ఆదర్శంగా ఉం డాలని ,విద్యార్థులు ఏర్పరచుకున్న లక్ష్యాలను అధి గమించేందుకు ప్రణాళికాబద్ధంగా చదవాలన్నారు ,తల్లిదండ్రుల ఆశలు -ఆకాంక్షలకు అనుగుణంగా నడుచుకోవాలన్నారు ,జీవన నైపుణ్యాలను అలవర్చు కోవటం ద్వారా ఆత్మ విశ్వాసం పెరుగుతుందన్నారు, తద్వారా ఏ రంగంలోనైనా విజయం సాధించటానికి అవకాశం ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో కళా శాల గౌరవ సలహాదారు ఆళ్ళ రాంబాబు , ప్రిన్సిపల్ సిరివెళ్ల శ్రీనివాసరావు, బాజీ షరీఫ్, ఆదాం వలీ మరి యు పలువురు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## డప్పు కళాకారులకు కిట్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు



చందర్లపాడు నవంబర్ 29 ప్రజాపాలన ప్రతినిధి:గ్రా మంలోని మండల పరిషత్ కార్యాలయంలోని మండ ల పరిధిలోని 136 మంది డప్పు కళాకారులకు ప్రస్తుం దని , అందులో భాగంగానే వారికి పింఛన్లను మంజూ రు చేయడంతో పాటు వారు కోరిన విధంగా అవసర మైన పనిముట్లు డప్పులు , గజ్జలు, ఏకరీతి వస్త్రాల ను మరియు ఇతర పనిముట్లను ప్రభుత్వం అందజే స్తుందని తెలిపారు. సమాజంలోని బడుగు బలహీన వెనుకబడిన వర్గాల ప్రజల సంక్షేమం కోసం ముఖ్య మంత్రి వైఎస్ జగన్ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలుచేస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రా మ సర్పంచ్ కస్తాల పున్నమ్మ ,ఎంపీపీ వేల్పుల ఏస మ్మ , జడ్పిటిసి ముక్కపాటి నరసింహారావు ,ఎంపీడీ వో ,పార్టీ నాయకులు యార్లగడ్డ సత్యనారాయణ ప్ర సాద్ , మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వెలగపూడి వెం కటేశ్వరరావు , నల్లాని సాయిబాబు , బుగ్గినేని సురేష్, కమతం నర్సిరెడ్డి ,కళాకారుల సంక్షేమ బోర్డు అధికా రులు ,వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొ న్నారు.

## మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్‌రావు, ఎంపిడిఓ జ్యోతి




చందర్లపాడునవంబర్29ప్రజాపాలనప్రతినిధి:గ్రామంలోమండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే మొం డితోక జగన్ మోహన్ రావు ముఖ్య అతిథిగా పాల్గొ న్నారు.ఈ సమావేశంఎంపీపీ వేల్పుల యేసమ్మ అధ్య క్షతన జరిగినది ఈ సమావేశంలోమండలానికి సం బంధించి పలు అభివృద్ధి పనులు ఇతరత్రా అంశా ల పై ఎంపీటీసీ సభ్యులు మండల అధికారులు చర్చిం చారుఈకార్యక్రమంలో పాల్గొన్న జడ్పిటిసి ముక్కపా టి నరసింహారావు ,వైస్ ఎంపీపీలు , గ్రామ సర్పంచ్ కస్తాల పున్నమ్మ ,ఎంపీడీవో జ్యోతి,ఎమ్మార్వో తదిత రులు పాల్గొన్నారు.



# సర్పంచుల సమర శంఖారావం అడ్డుకున్న పోలీసులు, సమైక్య అధ్యక్షులు వారా జయ సావిత్రి లక్ష్మీ నరసింహ అరెస్టు



అయినవిల్లి నవంబర్ 29 ప్రజాపాలన ప్రతినిధి :అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం నియోజకవర్గం అయినవిల్లి మండల సర్పంచ్ల సమైక్య అధ్యక్షులు వారా జయ సావిత్రి నరసింహారావు ను తిరపతి లో మంగళవారం ఉదయం 10 గంటల సమయంలోఅరెస్ట్ట చేశారు. వివరాలలోకి వెళితే : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో తమ సమస్యలు పరిష్కారం కోసం చిత్తూరు జిల్లా మంగళవారం 10 గంటలకు అలిపిరి గరుడ వలయం వద్ద సర్పంచుల సమర శంఖారావం పిలుపు ఇవ్వడం జరిగింది.దీంతో పోలీసులు ముందస్తుగా నగరంలో 30 యాక్ట్ అమల్లో ఉందని ఎక్కడ గాని సభలో సమావేశాలు ఏర్పాటు చేయరాదని ప్రకటన విడుదల చేస్తూ నాయకులను ఎక్కడకక్కడ ఈరోజు హౌస్ అరెస్ట్ చేపట్టడం జరిగింది. ఇందులో భాగంగా మంగళవారం ఉదయం 9 గంటలకు ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వై.వి.బి.రాజేంద్రప్రసాద్ మరియు ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు వానపల్లి లక్ష్మీ ముత్యాలరావు గార్లు ప్రారంభించిన కార్యక్రమాన్ని పోలిస్ లు అడ్డగించి అరెస్టు చేసారు. అరెస్టు చేసిన వారిలో అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండల సమైక్య సర్పంచుల అధ్యక్షులు వారా జయ సావిత్రి లక్ష్మీ నరసింహారావు ఉన్నారు. ఈ సందర్భంగా ఆవిడ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన 14, 15ల ఆర్థిక సంఘం నిధులను ప్రభుత్వం దారి మళ్లించడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 12,900 గ్రామ పంచాయతీల సర్పంచుల అనుమతి లేకుండా వారి ఖాతాలో నుంచి రాత్రికి రాత్రే డ్రా చేయడం సిగ్గుమాలిన తనం అన్నారు. అలిపిరి నుంచి కాలినడకన తిరుమలకి వెళ్లి శ్రీవారిని ఆలయం వద్దకు చేరుకునే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా పార్టీలకతీతంగా సర్పంచులు వెయ్యి మందికి పైగా హాజరయ్యే కార్యక్రమాన్ని అడ్డుకోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం అరెస్టులు తో ఉద్యమాల ఆపలేదని ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గరపడ్డాయని తెలియజేశారు. ఇంకనైనా ప్రభుత్వం సర్పంచ్ హక్కులను నిధులను కాల రాసే విధానాన్ని మానుకోవాలని ఆమె డిమాండ్ చేశారు .లేని పక్షంలో పెద్ద ఎత్తున దశలవారీగా ఆందోళన తీవ్రతరం చేస్తామని ప్రభుత్వాన్ని ప్రభుత్వం సర్పంచ్ హక్కులను నిధులను కాల రాసే విధానాన్ని మానుకోవాలని ఆయన డిమాండ్ చేశారు .తక్షణమే మా డిమాండ్లు 1) సర్పంచుల నిధులు ,విధులు, అధికారాల సాధన కోసం మరియు కేంద్ర ప్రభుత్వం 14 ,15వ ఆర్థిక సంఘం ద్వారా 12918 గ్రామాల సర్పంచులకు పంపిన రూ,,8660 కోట్ల రూపాయలు తిరిగి సర్పంచుల పిఎఫ్ ఎంఎస్ ఖాతాల్లో జమ చెయ్యాలి, 2) గ్రామ సచివాల యాలను సర్పంచుల అధ్వర్యంలోకి తీసుకురావాలని. 3)సర్పంచులకు , ఎంపీటీసీ లకు రూ:15 వేలు - అలాగే ఎంపీపీ లకు, జడ్పిటిసి లకు రూ,,30000 వేలు గౌరవ వేతనం ఇవ్వాలని. 4) నరేగా నిధులు కూడా గతంలో మాదిరే సర్పంచులకు ఇవ్వాలని. 5) పాత పద్ధతిలోనే పంచాయతీలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని మొదలగు..మా సర్పంచ్ ల 12 డిమాండ్ల రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించే వరకు ,మా నాయకులు రాష్ట్ర అధ్యక్షులు వై.వి.బి.రాజేంద్రప్రసాద్ మరియు సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు వానపల్లి లక్ష్మీ ముత్యాలరావు గార్ల నాయకత్వంలో ఉద్యమాన్ని ఉధృతం చేసి వివిధ ఆందోళన కార్యక్రమాలు పడతామని, జయశావిత్రి తిరుపతి నుంచి లోకల్ యాప్ విలేకరులకు ఈరోజు మంగళవారం మధ్యాహ్నం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అయినవిల్లి మండలం సర్పంచుల సమైక్య కార్యదర్శి బొబ్బా ప్రభాస్ కుమార్, ఉపాధ్యక్షులు సలాది బుచ్చిరాజు, ఎగ్జిక్యూటివ్ నెంబర్ కాకర శ్రీనివాస్, కాశీ వీర వెంకట సత్యనారాయణ, ఈరోజు అరెస్ట్ అయిన వారిలో ఉన్నారు.

## బూత్ లెవెల్ ఆఫీసర్స్‌తో సమావేశమైన ఆర్డిఓ రవీంద్రరావు




నందిగామ నవంబర్ 29 ప్రజాపాలన ప్రతినిధి:ఎన్నికలు సమీపిస్తున్న వేళ 18 సంవత్సరాలు నిండిన ప్రతి వ్యక్తి ఓటు హక్కు కలిగి ఉండాలని నినాదంతో మా ర్పులు చేర్పులు కొత్త ఓటర్ నమోదు తదితర అంశా లపై బూత్ లెవెల్ ఆఫీసర్స్ తో స్థానిక ఆర్డిఓ రవీంద రావు సమావేశమై అధికారులకు పలు సూచనలు చే శారు ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పా ల్గొన్నారు

## ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో చిన్నారి బంధువులకు ఆర్థిక సహాయం



బాపట్ల జిల్లా ప్రజా పాలన నవంబర్.29 :కర్లపాలెం మండలం పెరలి పంచాయితీ బక్కవారిపాలెంలో కాగిత ఆంద్రేయ కుమార్తె గుండె వ్యాధితో జబ్బుతో బాధపడుతూ వైద్యం చేయించుకోవడానికి కూడా ఆర్థిక స్తోమత లేకపోవడంతో ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో చిన్నారి బంధువులకు ఆర్థిక సహాయం అందజేశారు.ఇటువంటి అనారోగ్యంతో ఉన్న చిన్నారులను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వైద్యం అందించడంతో పాటు,ఆర్థిక సహకారం అందించాలని అధ్యక్షులు బండ్రెడ్డి గోపి కోరారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మద్దిబోయిన గోపి,జంగం దాసు, ట్రెజరర్ జోగి సువర్ణ రాజు,సభ్యులు కత్తి రాజు,కోటికలపూడి జయరాం, బక్కా దీపక్,యాశం రాజ రమేష్,యన్ కిషోర్,నరాలశెట్టి నాగరాజు, బొడపాటి మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## 5రూ.ల స్టాంపు పేపర్ ను 50 వేలు విక్రయిస్తున్న కొంతమంది స్టాంపు వెండర్స్




కారంపూడి... నవంబర్29 ...ప్రజాపాలన... ప్రతినిధి :పట్టణంలోని పల్నాడు జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు కర్ణ అమర సైదారావు మాట్లాడుతూ 5 రూపాయలు విలువ గల స్టాంపు పేపర్ను 50 వేలకు విక్రమిస్తున్న కొంతమంది స్టాంప్ రైటర్స్ కారంపూడి మండల లో స్టాంప్ రైటర్స్ అనే చెప్పుకునే కొంతమంది భూ అక్రమణా దారులతోటి కలిసి ?5 రూపాయలు విలువ గల స్టాంప్ పేపర్స్ ను 50 వేల రూపాయలకు విక్రయిస్తున్న వైనం వీరు చీకటి వ్యాపారం కొనసాగించటానికి దశాబ్దాల క్రితం సంబంధించిన స్టాంపు పేపర్స్ ను భూ అక్రమణదారులకు వీలుగా అమ్మకాలు కొనసాగిస్తున్నారు మండలంలో నకిలీ స్టాంప్ పేపర్స్ మరియు దశాబ్దాల కాలనీకి సంబంధించిన పాత స్టాంప్ పేపర్స్ పై కొత్తగా లిఖించిన బాండ్ పేపర్స్ క్రయ విక్రయాలు జరుగుతున్న సంబంధిత అధికారులు మౌనం వహించటానికి గల కారణం ఏంటో అర్థం కావట్లేదని వారు అన్నారు ఈ విషయంపై భారతీయ జనతా పార్టీ జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఈ చీకటి వ్యాపారాన్ని చేదిస్తామని వారు తెలియజేశారు.

## గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నాం: ఎమ్మెల్యే గ్రంధి



భీమవరం, నవంబర్ 29 ప్రజాపాలన ప్రతినిధి: గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంగళవారం భీమవరం మండలంలోని కోమటితిప్ప నార్త్ గ్రామంలో శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ గడపగడపకు వెళ్లి గత మూడేళ్ల పాలనలో ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందిన లబ్ధిని వివరించారు. ప్రజల కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించడానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని అన్ని శాఖల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారని తద్వారా ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించే అవకాశం లభించిందని అన్నారు. కోమటితిప్ప నార్త్ గ్రామంలో ప్రభుత్వం ద్వారా 217 కుటుంబాలకు 64 లక్షల రూపాయల 30 వేల 45 మేరకు లబ్ధి జరిగిందని, ఆక్వా రైతులకు 32 లక్షల రూపాయల మేర సబ్సిడీ అందించడం జరిగిందని అన్నారు. దాదాపు 17 సంక్షేమ పథకాలు ఈ గ్రామ ప్రజలకు అందాయని గ్రామ ప్రజల కోరికమేరకు మెయిన్ రోడ్డుతో పాటు లింకు రోడ్లను కూడా నిర్మించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. గ్రామంలో శాశ్వత ప్రాతిపదికన త్రాగునీటి సమస్య పరిష్కారానికి జలజీవన్ మిషన్ పథకంలో 32 లక్షల 50 వేల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందని సంక్షేమ పథకాల అమలు విషయంలో కుల,మత రాజకీయాలకు తావు లేకుండా, నాయకులతో పని లేకుండా కేవలం ఒక వలంటీర్ ద్వారా ప్రభుత్వం నుండి మేలు జరిగేవిధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వాలంటీర్, సచివాలయం వ్యవస్థలను ఏర్పాటు చేసి ఇంటి ముంగిటకే సుపరిపాలన అందిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో అటు వరి రైతులను ,ఇటు ఆక్వా రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటున్న ప్రభుత్వం తమదేనని ఆయన స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహారాజు, జడ్పిటిసి సభ్యులు కాండ్రేగుల నరసింహరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, గ్రామ సర్పంచ్ అల్లూరి శ్రీహరిరాజు, ఎంపీపీ సత్తినేని మోహన్ రావు, నడింపల్లి రామకృష్ణంరాజు, పెనుమత్స సాయిరాజు, ఇరుసుమండ నాగేశ్వరరావు, నాగిడి గంగయ్య దాస్, నాగిడి రంగారావు, ముదునూరి సురేష్ కుమార్, బర్రె సత్యనారాయణ, రేవు మల్లికార్జునరావు, సర్పంచులు చిల్లే వెంకటేష్, నాగిడి నారాయణస్వామి, రామాని శివాజీవర్మ, పులపర్తి ఏసు, ఎంపీటీసీ సభ్యులు రామాని నర్సింహస్వామి, బొమ్మిడి కొండరాజు, తిరుమాని ధనుంజయరాజు, తులసీరావు, చిన్నమిల్లి నాగన్న, కొట్టి కుటుంబరావు, కందికట్ల ఎడ్వర్డ్, చిగురుపాటి రాజు, ఏ.ఎస్ రాజు, గొట్టుముక్కల పద్మరాజు, శ్రీరాంపురం ఫణిరాజు, కలిదిండి చంద్రరాజు, ఇంచార్జ్ ఎంపీడీవో రామచంద్ర ప్రభు, పలు శాఖల జేఈలు శశి కుమార్, నరసయ్య, శ్రీనివాస్, కనకారావు, వాలంటీర్లు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ధాన్యం సేకరణ విధానంపై రైతులకు అవగాహన కల్పించాలి



మచిలీపట్నం కలెక్టరేట్ : నవంబర్ 29: ప్రజాపాలన :ధాన్యం సేకరణ విధానంపై రైతులకు అవగాహన కల్పించాలని, గోనె సంచులు, రవాణా సమస్యలు ఎదురవ్వకుండా చూడాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన జాయింట్ కలెక్టర్ డా. అపరాజితసింగ్ తో కలసి కలెక్టరేట్ నుంచి వీడియోకాన్ఫరెన్సుద్వారా తహసీల్దార్లు, వ్యవసాయ అధికారులతో ధాన్యం సేకరణ, రీసర్వే ప్రక్రియ పురోగతి పై మండలాల వారీగాసమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి తహసీల్దారు రైతు భరోసా కేంద్రాల వద్ద గ్రామ వ్యవసాయ సహాయకుల సహకారంతో బ్యానర్లు, కరపత్రాలు ముద్రించడంతో పాటు గ్రామ సభలను ఏర్పాటు చేసిధాన్యం సేకరణ విధానంపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. వరి కోతకు ముందస్తు సమాచారంఅందించడం, 17 తేమశాతం, ఎకరానికి 26 క్వింటాళ్ల ధాన్యం సేకరణ, గోనె సంచులు, రవాణాకు వాహనాన్నిసమకూర్చడం వంటి వాటిపై అధికారులు రైతులకు తెలియజేయాలన్నారు. రబీ సాగు లేనందున ఆరుతడి పంటలకు సిద్ధమయ్యే క్రమంలో రైతులు తమ ధాన్యంను విక్రయించడానికి తొందరపడే అవకాశం ఉన్నందునగోనె సంచుల కొరత, రవాణా సమస్యలు రాకుండా చూడాలన్నారు. రవాణా నిమిత్తం మచిలీపట్నం, గుడివాడ,ఉయ్యూరు డివిజన్లకు ముగ్గురు కాంట్రాక్టర్లను నియమించడం జరిగిందని, దీనితో పాటుగా రైతుల సొంతట్రాక్టర్లను సైతం ఉపయోగించుకోవాలన్నారు. రవాణాకు ఎక్కువగా రైతుల సొంత వాహనాలను ప్రోత్సహించాలనిఅధికారులకు సూచించారు. ధాన్యం సేకరణ మార్చి వరకు ఉన్నప్పటికి డిసెంబర్ నెలే కీలకమన్నారు. ఆ నెలలోవరి కోతలు ముమ్మరంగా సాగి ధాన్యం సేకరణపై వత్తిడి పెరిగే అవకాశం ఉన్నందున, ఇప్పటి నుంచేఅధికారులు సిద్ధంగా ఉండాలన్నారు.అత్యధిక ధాన్యం సేకరణలో జిల్లా ముందువరుసలో నిలిచిందని కలెక్టర్ అధికారులను అభినందించారు.జిల్లాలో ఇప్పటి వరకు 316 రైతు భరోసా కేంద్రాల ద్వారా 139 మిల్లులకు 17,860 మెట్రిక్ టన్నుల ధాన్యాన్నిసేకరించామన్నారు. ధాన్యం సేకరణ నిమిత్తం 32.68 లక్షల గోనె సంచులను అందుబాటులో ఉంచామన్నారు. కేటగిరి-2 లో ఉన్న 83 గ్రామాలకు ఫైనల్ ఆర్వోఆర్ డిసెంబర్ 10కి,కేటగిరి-3 లో ఉన్న 22 గ్రామాలకు డిసెంబర్ 30కి పూర్తికావాలన్నారు.కేడీసీసీ బ్యాంక్ చైర్పర్సన్ తన్నీరు నాగేశ్వరరావు, డిఆర్వో ఎం. వెంకటేశ్వర్లు, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీధర్, డిఎస్ఓ వి. పార్వతి, డిపిఓ నాగేశ్వరనాయక్, డిసిఓ ఫణికుమార్, సర్వే ఏడీ గోపాల్రాజ, డిటిఓసీతాపతి, డిఎల్ఓ డి.సుబ్బారావు, అగ్రికల్చర్ ఏడీ మణిధర్ తదితరులు కలెక్టర్తో పాటు ఉన్నారు.

## సర్వోత్తమం సుబ్రహ్మణ్య షష్ఠి: రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి : సుబ్రహ్మణ్య షష్ఠి సందర్భంగా గవర్నర్ పేటలోని అన్నపూర్ణ సమేత శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానం నందు స్వామి వారి కళ్యాణ మహోత్సవం మంగళవారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా స్వామి వారికి 108 కలశాలతో అష్టోత్తర కలశ పూజ, 11 రకాల ద్రవ్యాలతో భక్తులచే సర్ప సూక్త రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం భక్తుల జయజయధ్వానాలు, అర్చకుల వేదమంత్రోచ్ఛరణల నడుమ స్వామి వారి కళ్యాణం కన్నులపండువగా జరిగింది. ఈ వేడుకలలో రాష్ట్ర ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. లోకసంరక్షణార్థం తారకుడనే రాక్షసుని సంహరించడానికి పరమశివుడి అంశతో మార్గశిర శుద్ధ షష్ఠి నాడు సుబ్రహ్మణ్య స్వామి జన్మించాడని మల్లాది విష్ణు అన్నారు. సుబ్రహ్మణ్య షష్ఠిని 'స్కంద షష్ఠి' అని కూడా పిలుస్తారని.. ఈ షష్ఠి నాడు సుబ్రహ్మణ్య దేవాలయాలలో 'శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి' కళ్యాణం నిర్వహిస్తుండడం ఆనవాయితీగా వస్తోందన్నారు. స్కంద షష్ఠినాడు సుబ్రహ్మణ్య కళ్యాణం జరిపించే భక్తులకు సకల శుభాలు కలుగుతాయన్నారు. ఆ స్వామి వారి దివ్య ఆశీస్సులు ఈ ప్రభుత్వంపై, సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిపైన ఎల్లవేళలా ఉండాలని కాంక్షించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ నిర్వహించారు.

## సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి కళ్యాణం కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ



బాపట్ల జిల్లా ప్రజాపాలన నవంబర్. 29.: పవిత్ర సుబ్రహ్మణ్య స్వామి షష్ఠి పుణ్యదినం సందర్భంగా బాపట్ల పట్టణం 2వ వార్డ్ రామకృష్ణపురం వద్ద మహిమ గల నాగేంద్ర స్వామి పుట్ట వద్ద చల్లగాలి కస్తూరమ్మ బాపరాజు గార్ల ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా నిర్వహించిన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి కళ్యాణం కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులతో కలిసి పాల్గొని ఆ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు అందుకొని నిర్వహకులచే ఏర్పాటు చేయబడిన అన్నదాన కార్యక్రమం ప్రారంభించి భక్తులకు ప్రసాద వితరణ చేసిన బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ గారు.తదనంతరం ఆలయ కమిటీ సభ్యులు నరేంద్ర వర్మ గారిని శాలువతో సత్కరించారు.ఈ కళ్యాణ మహోత్సవంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అంకాల శ్రీనివాసరావు, సాంబశివరావు, పరిశా రమేష్,విన్నకోట వీరయ్య నాయుడు, కుట్టుబోయిన రమేష్ , వడ్లమూడి వెంకటేశ్వర్లు, దుర్గాప్రకాష్, వంశి రెడ్డి, నీలకంఠేశ్వరరాజు, కృష్ణ రాజు, కె.శ్రీనివాసరావు, శేషు, సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ సిలిండర్ లీక్ వృద్ధురాలికి గాయాలు



చిలకలూరిపేట , ప్రజాపాలన ప్రతినిధి : చిలకలూరిపేట పట్టణ ప్రాంతంలోని గంటలమ్మచెట్టు పాటివీద గృహంలో వినియోగించే గ్యాస్ సిలిండర్ ప్రమాదవశాస్తా లీక్అయి వృద్ధురాలు పొట్టి సుబ్బాయమ్మ కు గాయాలు అయిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది .స్థానిక అగ్నిమాపక సిబ్బంది తెలిపిన వివరాలు..తన నివాసంలో ఉంటున్న వృద్ధురాలు ఉదయం వంట పనులు ముగించుకొని గ్యాస్ సిలిండర్ను ఆపివేయడం మర్చిపోయింది .కొంత సమయం తర్వాత దేవుడికి దీపారాధన చేసేందుకు దీపం వెలిగించగా అప్పటికే లీక్ అవుతున్న గ్యాస్ సిలిండర్ పేలి వృద్ధురాలు శరీరం 35 శాతం కాలిపోయినట్టు అగ్నిమాపక సిబ్బంది అంచనాగా తెలిపారు .స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం తెలపగా సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని మంటలను ఆర్పి వేశారు .ప్రమాదంలో గాయపడిన వృద్ధురాలికి అగ్నిమాపక సిబ్బంది ప్రథమ చికిత్స అందించి 108 సహాయం ద్వారా చికిత్స కొరకు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు .ఈ సంఘటనలో ఇంటి సామాగ్రి దుస్తువులు మంచం అగ్ని ప్రమాదంలో దద్ధమైనట్లు అగ్నిమాపక సిబ్బంది తెలిపారు .సంఘటన స్థలాన్ని చిలకలూరిపేట పట్టణ అగ్నిమాపక కేంద్రం అధికారి ఏ.అన్వేష్ కుమార్ రెడ్డి తన సిబ్బందితో కలిసి మంటలను అదుపు చేసి సంఘటనకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు .

## గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే: రాష్ట్ర మైనార్టీ డిపార్ట్మెంట్ కార్యదర్శి కరాలపాటి జానీ



దాచేపల్లి ప్రజాపాలన న్యూస్: సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి, వారి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే అని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్ర మైనార్టీ డిపార్ట్మెంట్ కార్యదర్శి కరాలపాటి జానీ అన్నారు. జ్యోతిరావు పూలే 132 వ వర్ధంతి సందర్భంగా పల్నాడు జిల్లా దాచేపల్లి నగర పంచాయతి నారాయణపురం ఆర్ అండ్ బి బంగ్లా సెంటర్ లోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి ఆ మహనీయునికి ఘనంగా నివాళులు అర్పించి అయన సేవలను కొనియాడారు ఈ సందర్బంగా కరాలపాటి జానీ మాట్లాడుతూ సమాజంలో మార్పు కోసం నిరంతరం పోరాటం చేసిన మహనీయుడు పూలే అని అదేవిదంగా మహిళలు విద్యాభివృద్ధికి కృషి చేసారన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎపి నాయిబ్రహ్మణ కేశఖండనశాల జేఏసీ అధ్య క్షుడు గుంటుపల్లి రామదాసు



-పలనాడు జిల్లా,దుర్గి ప్రజాపాలన ప్రతినిధి:దుర్గి మండలం అడిగొప్పుల శ్రీ నిదానంపాటి శ్రీ లక్ష్మీఅమ్మవారిస న్ని ధికిమంగళవారం విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ నాయి బ్రహ్మణ కేశఖండన శా ల జేఏసీ అధ్యక్షుడు గుంటుపల్లి రామదాసు నుఆలయనిర్యహకులు ఆలయ భజంత్రీలు మేళతాలాలతో స్వాగ తం పలికారు .ఆలయ అర్చ కులు వేదమంత్రాలతో ఆశీర్వదించి శ్రీ లక్ష్మీ అమ్మ వారి సన్ని ధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.తద నంతరం అమ్మవారికి తమ మ్రొక్కుబడు ల ను చెల్లించుకొని తీర్ధ ప్రసాదాలను స్వీకరించి అమ్మవారి కృపకు పా త్రుల య్యారు .అనం తరంనాయిబ్రహ్మణ సోదరులు రామదాసు ను కేశనఖండశాలకు సాదరంగా ఆహ్వా నిం చారు. కేశఖండన శాల అద్యక్షుడు మాచర్ల ల క్ష్మీ నారాయణ ఉపా ధ్యక్షు డు ముటుకూరి నాగరాజు కేశఖండన శాలకు సంబంధించిన వారి సమస్యలను జేఏ సీ అధ్యక్షుడు గుంటు పల్లి రామదాసు దృష్టికి తీసుకువచ్చారు వారి సమస్యలను సావధా నం గా విని ఆలయ కార్య నిర్వాహణాధి కా రి శ్రీ గిరిరాజ్ నరసింహ బా బుతో త్వరలో మా ట్లా డి సమస్యల పరి ష్కారానికి కృషి చేస్తా నని వారికి హామీఇచ్చా రు ఈకార్యక్రమంలో ఎజి ఎల్ నారాయణ జేఏసీ సభ్యులు దూపా టి శ్రీనివాసరావు ము టుకూరి కోటేశ్వరరావు మాచర్ల కొండలు తది తరులు పాల్గొన్నారు.

## పెదకూరపాడు నియోజకవర్గ ఏపీ ఎంఆర్పీఎస్ అధ్యక్షులుగా నండూరి జయపాల్ మాదిగ



పల్నాడు జిల్లా . పెదకూరపాడు. నవంబర్ 29 (ప్రజాపాలన ప్రతినిధి. ): పెదకూరపాడు నియోజకవర్గ ఏపీ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులుగా నండూరి జెయపాల్ మాదిగను ఏకగ్రీవంగా నియమించినట్లు ఏపీ ఎంఆర్పీఎస్ పల్నాడు జిల్లా అధ్యక్షులు కోటా సుబ్బు మాదిగ తెలిపారు మంగళవారం పెదకూరపాడు లోని ఏపీ ఎంఆర్పీఎస్ కార్యాలయంలో విలేఖరి సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా సుబ్బు మాదిగ మాట్లాడుతూ రానున్న శీతాకాలపు సమావేశాల్లో వర్గీకరణ బిల్లును ఆమోదం చేయాలని కోరారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 100 రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధం చేస్తానని హామీ ఇచ్చారని మూడున్నర సంవత్సరాలు గడుస్తున్న ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించటంలో బిజెపి ప్రభుత్వం విఫలమైందని సుబ్బు మాదిగ అన్నారు. ఈ సందర్భంగా నూతనంగా పెదకూరపాడు నియోజకవర్గ అధ్యక్షుడిగా ఎన్నికైన జయపాల్ మాదిగ మాట్లాడుతూ మాదిగలంతా ఏకమై ఒక తాటితో ఉంటే వర్గీకరణ బిల్లును సాధించుకో గలమని అన్నారు. వర్గీకరణ సాధించేవరకు యుద్ధభూమిలో పోరాటం చేసే విధంగా పోరాటం చేసి వర్గీకరణ సాధించుకోవాలని కోరారు పెదకూరపాడు మాదిగలకు ఏ సమస్య వచ్చినా ముందుండి వారి సమస్యను పరిష్కరిస్తానని అదేవిధంగా ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లాలో నలుమూలల ఉద్యమాన్ని చేసే విధంగా అన్నిచోట్ల మాదిగలను సమన్వయం పరిచి ఏపీ ఎమ్మార్పీఎస్ అభివృద్ధికి ముందుంటానని అన్నారు ఈ కార్యక్రమంలో ఏపీ ఎమ్మార్పీఎస్ నరసరావుపేట నియోజకవర్గ అధ్యక్షులు ప్రత్తిపాటి మరియు దాసు, జొన్నలగడ్డ రాజు పెదకూరపాడు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ప్రిన్సిపాల్ సెక్రటరీ

విస్సన్నపేట,ప్రజాపాలన ప్రతినిధి : విస్సన్నపేటలోని సామాజిక ఆరోగ్య కేంద్రంను వైద్య, ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జి. కృష్ణబాబు మంగళవారం అకస్మిక తనిఖీ చేశారు. ఆసుపత్రి ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న కొత్త భవనాలను పరిశీలించారు అనంతరం సామాజిక ఆరోగ్య కేంద్రంలోని డాక్టర్లు , సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించి అందరూ తప్పనిసరిగా సమయపాలన పాటించాలని, ఆస్పత్రికి వచ్చే పేషెంట్లను ఎటువంటి ఇబ్బంది కలగకుండా వైద్యం చేయాలని సూచించారు. అనంతరం నాలుగు స్టాఫ్ నర్స్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి వాటిని వెంటనే భర్తీచేసేలా చూస్తాము అని తెలిపారు . ఈ సందర్భంగా పోస్టుమార్టం అసిస్టెంట్, జనరల్ డ్యూటీ అటెండర్స్ ,ల్యాబ్ టెక్నీషియన్, రేడియోలి గ్రాఫర్స్, ఆఫీస్ సబార్డినట్లు అసిస్టెంట్స్, ఓటి అసిస్టెంట్ లకు సుమారు 8 నెలల నుంచి జీతం రావడం లేదని మొరపెట్టుకున్నారు ఈ విషయంపై స్పందించిన ప్రిన్సిపల్ సెక్రెటరీ ఈ సమస్యను సాధ్యమైనంతవరకు వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ప్రిన్సిపల్ సెక్రటరీ ఆకస్మిక పర్యటన నేపథ్యంలో డాక్టర్లు సిబ్బంది ఉరుకుల పరుగులతో పనిచేశారు.

## సమాచార హక్కు చట్టం ప్రచార సమితి అమరావతి ఆధ్వర్యంలో మూడవ వారం యాచకులకు అన్న ప్రసాదం వితరణ





గన్నవరం ప్రజాపాలన ప్రతినిధి (హనుమాన్ జంక్షన్) నవంబర్ 29 ప్రచార సమితి బాపులపాడు మండల కార్యవర్గం విస్తరణ.మంగళవారం హనుమాన్ జంక్షన్ లో హిందూ ధర్మ పీఠం అన్నదాన సంఘము మరియు సేవాసదనం సహకారంతో సమాచార హక్కు చట్టం ప్రచార సమితి అమరావతి ఆధ్వర్యంలో మూడవ వారం యాచకులకు అన్న ప్రసాదం వితరణ చేయడం జరిగిందిముందుగా ప్రచార సమితి బాపులపాడు మండల కమిటీ విస్తరణ లో భాగంగా నూతన సభ్యులుగా మండల కార్యదర్శి గా ధారావత్ రాజగోపాల్, సహాయ కార్యదర్శి గా అబ్దుల్ రహమతుల్లా, కార్యవర్గ సభ్యులు గా కాంపాటి ప్రసాద్ లను ఎన్నుకొని వ్యవస్థాపక అధ్యక్షులు జారీచేసిన నియమిత పత్రాలను మండల కన్వీనర్ కాలి కిరణ్ బాబు అందజేశారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు కోటా సురేష్ మాట్లాడుతూ మండల నూతన సభ్యులు మిగిలిన సభ్యులతో కలిసి ప్రజలకు అందుబాటులో ఉండి సమాచార హక్కు చట్టం పై ప్రజల్లో అవగాహన పెంచాలని ప్రజలకు ఉపయోగకరంగా ఉండేలా సేవా కార్యక్రమాలు చేయాలని సూచన చేశారు అదేవిధంగా దాతల సహకారంతో ప్రతి మంగళవారం యాచకులకు అన్న ప్రసాదం వితరణ చేస్తున్నట్లు తెలియజేశారు ఆకలితో ఉన్నవారికి ఒకరోజు అయినా అన్నం పెట్టాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని భవిష్యత్తులో యాచుకులకు అల్పాహారం ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తానని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో హిందూ ధర్మ పీఠం అన్నదాన సంఘం మరియు సేవా సదనం అధికార ప్రతినిధి పొట్లూరి శ్రీ సత్య ఫణింద్ర , కృష్ణాజిల్లా అధ్యక్షులు తిరుమల శెట్టి రవి, ప్రచార సమితి మండల కన్వీనర్ కాలి కిరణ్ బాబు, కార్యవర్గ సభ్యులు శ్రీకాంత్, పాల్గొన్నారు.

## చంద్రబాబు పర్యటనలో భాగంగా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పర్యటనను జయప్రదం చేయండి



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి నవంబర్ 29: టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శిష్టా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఈ నెల 30, డిసెంబర్ 1, 2 తేదీల్లో నిర్వహిస్తున్న ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పర్యటనను జయప్రదం చేయాలని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, కార్యకర్తల సంక్షేమ నిధి కోఆర్డినేటర్ శిష్టా లోహిత్ పిలుపునిచ్చారు. మంగళవారం కృష్ణాజిల్లా గుడివాడలో శిష్టా లోహిత్ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 30వ తేదీ ఉదయం కలపర్రు టోల్ గేట్ దగ్గర నుండి చంద్రబాబు పర్యటన ప్రారంభమవుతుందన్నారు. విజయరాయి వద్ద బహిరంగ సభ జరుగుతుందన్నారు. అక్కడ "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" అనే కార్యక్రమాన్ని చంద్రబాబు లాంఛనంగా ప్రారంభిస్తారన్నారు. అక్కడి నుండి దెందులూరు, చింతలపూడి నియోజకవర్గాల సరిహద్దు గ్రామం రామచంద్రాపురంలో రైతులతో చంద్రబాబు మాట్లాడతారని తెలిపారు. సాయంత్రం చింతలపూడి చేరుకుని రోడ్ షో నిర్వహిస్తారని చెప్పారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి చంద్రబాబు మాట్లాడతారని, అనంతరం రాత్రికి చింతలపూడిలోనే బస చేస్తారని అన్నారు. డిసెంబర్ 1వ తేదీన చింతలపూడి నుండి బయలుదేరి తాడువాయి, బుట్టాయిగూడెం మీదుగా రోడ్ షో నిర్వహిస్తారని తెలిపారు. అక్కడి నుండి పోలవరం మీదుగా కొవ్వూరు చేరుకుని అక్కడ బహిరంగ సభ నిర్వహిస్తారన్నారు. అదే రోజు రాత్రి కొవ్వూరులోనే బస చేస్తారన్నారు. 2వ తేదీన కొవ్వూరు నుండి బయలుదేరి రోడ్ షో నిర్వహిస్తూ నిడదవోలు చేరుకుంటారన్నారు. అక్కడ భారీ బహిరంగ సభ నిర్వహిస్తారని తెలిపారు. అక్కడి నుండి రోడ్ షోగా బయలుదేరి తాడేపల్లిగూడెం చేరుకుంటారన్నారు. తాడేపల్లిగూడెంలో నిర్వహించే భారీ బహిరంగ సభతో చంద్రబాబు మూడు రోజుల ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పర్యటన ముగుస్తుందన్నారు. చంద్రబాబు పర్యటనను దృష్టిలో పెట్టుకుని భారీ ఎత్తున ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. చంద్రబాబు పర్యటన ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని టీడీపీ శ్రేణుల్లో మరింత ఉత్సాహాన్ని నింపనుందని శిష్టా లోహిత్ అభిప్రాయపడ్డారు.

## రోటరీ ఆధ్వర్యంలో నోట్ బుక్స్ పంపిణీ

### తైక్వాండో పోటీలలో విజేతలకు ప్రత్యేక అభినందన




చీరాల, నవంబర్ 29, ప్రజాపాలన : రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల, ఆధ్వర్యంలో విజయనగర్ కాలనీ లోని, మండల ప్రజాపరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలోని విద్యార్థినీ, విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు.తదుపరి రోటరీ సామాజిక భవనం నందు, ఈనెల 25, 26, 27 లలో నంద్యాల లో రామకృష్ణ పి.జి కాలేజ్ ఇండోర్ స్టేడియం నందు, జరిగిన రెండవ రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలకు చీరాల నుండి తైక్వాండో క్లబ్ విద్యార్థులు 42 మంది పోటీలలో పాల్గొనగా, 15 మందికి స్వర్ణ, ఐదుగురికి రజితం, పదిమందికి కాంస్య పథకములు పొందిన విద్యార్థు లను మరియు పదివేల రూపాయల నగదు బహుమతి పొందినందుకు, విద్యార్థులకు మంచి శిక్షణ ఇచ్చిన, సీనియర్ కోచ్ సయ్యద్ సలావు ద్దీన్ (థర్డ్ డాన్ ) కోచ్ వెంకట ప్రసాద్ (సెకండ్ డాన్ ) మరియు ప్రశాంత్ (ఫస్ట్ డాన్ ) లను, రోటరీ క్లబ్ ప్రెసిడెంట్, డాక్టర్ బాబురావు, సుభాషిణి, పోలుదాసు రామకృష్ణ,చీరాల కృష్ణమూర్తి తదితరులు పుష్ప గుచ్చాలు అందజేసి, అభినందనలు తెలియజేశారు.ఆయా కార్యక్రమా లలో స్కూల్ హె చ్.ఎం.రాంబాబు, బిక్షాలు, ఇసాక్ సన్, తైక్వాండో విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానంలో స్వామివారి షష్టి మహోత్సవ వేడుకలు





గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి నవంబర్ 29: వేంచేసి ఉన్న శ్రీ వల్లి దేవసేన సమేత నాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానంలో స్వామివారి షష్టి మహోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ ఉప్పల హారిక ముఖ్యఅతిథిగా పాల్గొనే స్వామి వారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు గోళ్ళ వీర్రాజు, జడ్పిటిసి గోళ్ళ రామకృష్ణ, గ్రామ సర్పంచ్ గొర్ల రాజేష్ రాజేష్, మరియు కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు

## జగనన్న శాశ్వత భూహక్కు






నూజివీడు ప్రజా పాలన ప్రతినిధి: రైతాంగం సరిహద్దు సమస్యలు లేకుండా కలిసికట్టుగా ఉండాలనే లక్ష్యంతో చేపట్టిన కార్యక్రమం జగనన్న శాశ్వత భూహక్కు పథకం అని నూజివీడు శాసన సభ్యులు మేక వెంకట ప్రతాప్ అప్పారావు పేర్కొన్నారు. మంగళవారం మర్రిబంధం ,సీతారామపురం గ్రామాల రైతులకు భూ హక్కు పత్రాలు అందచేశారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ పథకంలో రైతులకు పార్టీలతో పనిలేదన్నారు. త్వరలోనే అన్ని గ్రామాలలో భూ సర్వే పూర్తి చేయడం జరుగుతుందన్నారు .ప్రభుత్వం ప్రజల కోసం ఎన్నో పథకాలను ప్రవేశ పెట్టిందన్నారు .ప్రజా సమస్యలు సచివాలయాలలోనే పరిష్కరించడం జరుగుతుందన్నారు .నియోజకవర్గంలో రెవెన్యూ ,అటవీ భూముల సమస్యలు ఉన్నాయని త్వరలో వీటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు . సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్ర మాట్లాడుతూ భూముల రీ సర్వే ప్రభుత్వం అత్యంత ప్రాముఖ్యత ఇస్తుందని దేశంలో ఎక్కడ జరుగని విధంగా రాష్ట్రంలో భూ సర్వే జరుగుతుందన్నారు. రీ సర్వే పూర్తయితే భూ సమస్యలు ఉండవన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కృష్ణంరాజు ,తహశీల్దార్ ,సర్పంచులు పాల్గొన్నారు .

## ఆంధ్రప్రదేశ్ నూతన అధ్యక్షుడు మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ ను కలిసిన జాని



దాచేపల్లి ప్రజాపాలన న్యూస్.: ఆంధ్రప్రదేశ్ నూతన పీసీసీ అధ్యక్షులుగా నియమితులైన గిడుగు రుద్రరాజు ను అలాగే నూతన ఆంధ్రప్రదేశ్ పీసీసీ వర్కింగ్ ప్రసిడెంట్ గా నియమితులైన రాకేష్ రెడ్డి ని పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కరాలపాటి జానీ వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు.


## లింకు డాక్యుమెంట్స్ పోయినవి

పల్నాడు జిల్లా నాదెండ్ల మండలంలోని బుక్కాపురం గ్రామానికి చెందిన షేక్ అంజనాభి.W/0 షేక్ మస్తాన్ అను ఆమె నాంపల్లి నరసింహ గారి కుమారుడు నాంపల్లి ఆంజనేయులు వల్ల డాక్యుమెంట్ నెంబర్ 6795/2017 రిజిస్ట్రేషన్ డాక్యుమెంటు ద్వారా కొనుగోలు చేసి ఉన్నారు. నాంపల్లి ఆంజనేయులు కొనుగోలు చేసిన లింక్ డాక్యుమెంట్స్..నెంబర్..2986/1990 , నెంబర్ 3302 /1990 . పోయినవి.. నా క్లైంట్ అయినా అంజనా బీ నరసరావుపేట అరండల్ పేట లోని మోర్ సెంటర్లో ది 25-11-2022 న ఫోటో స్టార్ట్ చేయచుకోవడానికి బండి పై పోవుచుండగా ఒరిజినల్ డాక్యుమెంట్లు జారిపోయినవి కావున సదరు ఒరిజినల్ డాక్యుమెంట్ను ఎవరికైనా దొరికిన యెడల మాకు అందించగలరు.( ఆ డాక్యుమెంట్ను ఎవరైనా ఏవిధంగా ఉపయోగించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడును.)

**కె. వెంకటేశ్వరరావు. అడ్వకేట్.**
**నరసరావుపేట. సెల్ నెంబర్.9849414350**

## స్టైల్ కా బాప్ అనిపించావ్ గా అనన్య!



బాలీవుడ్ బ్యూటీ అనన్య పాండే టెంప్టింగ్ పోజుల గురించి చెప్పాల్సిన పనిలేదు. ఇన్ స్టా వేదికగా బ్యూటీ మంటలు రేపడం షరా మామూలే. డిజైనర్ దుస్తుల్లో తనదైన గ్లామ్ తో ఆకట్టుకుటుంది. అల్ట్రా మోడ్రన్ లుక్ లోనూ అనన్య మెరుపులు సమ్ థింగ్ స్పెషల్ గా ఫోకస్ అవుతుంటాయి. స్టైలిష్ ఎంపికల్లోనూ అనన్య వావ్ అనిపిస్తుంది.తాజాగా బ్యూటీ డిజైన్డ్ లెదర్ దుస్తుల్లో స్టైల్ కా బాప్ అనిపిస్తుంది. ఇదిగో బ్రౌన్ కలర్ లెదర్ డిజైన్ లో ఆకట్టుకుంటుంది. మ్యాచింగ్ ఇన్నర్ వేర్ సైతం సేమ్ కలర్. ఆ బొందుల మధ్యలో అనన్య అందాలు అంతే హైలైట్ అవుతున్నాయి.స్టైలిష్ హెయిర్ స్టైల్ డ్రెస్..అందమైన పెదాలపై ఎర్రటి లిప్ స్టిక్..కవ్వించే కళ్లు ఆద్యంతం అమ్మడిలో బ్యూటీని హైలైట్ చేస్తున్నాయి.ప్రస్తుతం ఈ ఫోటో ఇన్ స్టాలో వైరల్ గా మారింది. అభిమానులు సహా బాలీవుడ్ సెలబ్రిటీలు అనన్య ఫోజుపై కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. ఇక బ్యూటీ కెరీర్ సంగతి చూస్తే బాలీవుడ్ లో బిజీ అయ్యే ప్రయత్నాల్లో ఉంది. టాలీవుడ్ లో లైగర్ తో ఎంట్రీ ఇచ్చినా ఫలితం తేడాగా రావడంతో సీన్ అర్ధమైంది.ఈ నేపథ్యంలో మరో ఆలోచన లేకుండా మాతృభాషలోనే మన ట్యాలెంట్కి తగ్గ అవకాశాలున్నాయని భావించి ఆ దిశగా అడుగులు వేస్తుంది. ప్రస్తుతం అమ్మడి చేతిలో రెండు ప్రాజెక్ట్ లు రెడీగా ఉన్నాయి. 'కో గయే హమ్ ఖాన్' చిత్రం షూటింగ్ ఇప్పటికే పూర్తయింది. ప్రస్తుతం ఆ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. మరో సినిమా 'డ్రీమ్ గర్ల్ -2' షూటింగ్ దశలో ఉంది. ఈ రెండు సినిమాలపై అనన్య భారీ ఆశలు పెట్టుకుంది. హిట్ అయితే మరిన్ని ఛాన్సులు అందుకొవచ్చని ఆశిస్తుంది. మరి అమ్మడి టైమ్ ఎలా నడుస్తుందో చూడాలి.

## ఇక మెగాస్టార్ గానే చిరంజీవి ముగింపు!



149 సినిమాల వరకూ మెగాస్టార్ చిరంజీవి మెరుపులు ఎలా కొనసాగాయో చెప్పాల్సిన పనిలేదు. అపజయమెరుగని నటుడిగా తెలుగు ప్రేక్షకుల్ని అలరించారు. సరిగ్గా 150వ సినిమా ల్యాండ్ మార్క్ మూవీ కి చేరే సరికి ఒక్కసారిగా చిరంజీవి పొలిటికల్ టర్న్ తీసుకున్నారు. ప్రజారాజ్యం పార్టీని స్థాపించడంతో దాదాపు తొమ్మిదేళ్ల పాటు మ్యాకప్ కు దూరమయ్యారు.అప్పటివరకూ నటుడిగా సేవలందించిన చిరంజీవి ప్రజా నాయకుడిగా సేవలందించాలని ఆ రకమైన టర్న్ తీసుకున్నారు. కానీ అక్కడ ఆయన ఆశించిన విధంగా కెరీర్ సాగలేదు. చిరంజీవి లాంటి సౌమ్యుడు రాజకీయాల్లో రాణంచాలేడని ఆయన స్వయంగా ప్రకటించి నిష్క్రమించారు. ఆ తర్వాత తిరిగి మళ్లీ సినిమాల్లోకి కంబ్యాక్ అయ్యారు. 150వ సినిమాగా 'ఖైదీ నెంబర్ 150' లో నటించి భారీ సక్సెస్ అందుకుని బాస్ ఈజ్ బ్యాక్ అనిపించారు.ఆ తర్వాత మెగాస్టార్ రాజకీయాలు పట్టించుకున్నది లేదు. పలు పార్టీలు ఆహ్వానం పలికినప్పటికీ తిరస్కరించి నటుడిగానే కొనసాగారు. అయితే సోదరుడు జనసేన పార్టీస్థాపించినా రాజకీయా నాయకుడిగా ఏ నాడు ఆయన కామెంట్ చేయలేదు. పీకే ప్రయాణంలో సక్సెస్ అవ్వాలని ఆకాక్షించారే తప్ప! తాను మళ్లీ రాజకీయుల చేస్తానని చెప్పింది లేదు.అయినా మీడియాలో కథనాలు మాత్రం షరా మూములే. తాజాగా 53వ అంతర్జాతీయ చలన చిత్రొత్రోవాల్లో ఆయన మనసులో మాటని మరోసారి బయట పెట్టారు. 'పదేళ్లు విరామం తీసుకుని సినిమాల్లోకి వచ్చిన తర్వాత అభిమానులు రెట్టింపు అభిమానం చూపించారు తప్ప తగ్గించలేదు. వాళ్లందరికీ ఎప్పటికీ రుణపడి ఉంటాను.

## మణిశర్మ కూడా ట్రిగ్గర్ ఆయనవైపే తిప్పేశాడు!



'ఆచార్య'.. ఈ మధ్య కాలంలో ఈ సినిమాపై జరిగిన చర్చ మరే సినిమాపై జరగలేదు. మెగాస్టార్ చిరంజీవి ఊరి కోరి మరీ చేసిన సినిమా ఇది. ఇందులో రామ్ చరణ్ ఖచ్చితంగా వుండాల్సిందేనని పట్టుబట్టి మరీ చేశారు. కొరటాల శివ డైరెక్ట్ చేసిన ఈ మూవీ ఇప్పటికీ మెగా ఫ్యాన్స్ కి ఓ నైట్ మేర్ లా మారి వెంటాడుతోంది. చిరు నటించిన సినిమాల్లో అత్యంత డిజాస్టర్ అనిపించుకున్న ఈ మూవీపై ఇప్పటికీ ఎవరో ఒకరు ఏదో ఒకటి చెబుతూనే వున్నారు.ఎక్కడ లోపం జరిగింది?.. ఎందువల్ల ఈ మూవీ డిజాస్టర్ గా మిగిలింది? అనే విషయాలు అప్పుడప్పుడు బయటికి వస్తూనే వున్నాయి. ఈ మూవీ రిలీజ్ తరువాత మెగాస్టార్ చిరంజీవి తను పాల్గొన్న చిన్న సినిమాల ప్రీ రిలీజ్ ఈవెంట్ లలో సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. కొంత మంది దర్శకుడు సెట్ లోనే డైలాగ్ లు సీన్ లు రాస్తున్నారని అలాంటి పద్దతిని మార్చుకోవాలంటూ ఇండైరెక్ట్ గా దర్శకుడు కొరటాల శివపై విమర్శలు చేశారు.ఆ తరువాత కూడా నేరుగా కొరటాలని ట్రిగ్గర్ చేయకపోయినా ఇండైరెక్ట్ గా విమర్శలు చేయడం ఇండస్ట్రీ వర్గాల్లో చరక్చకు దారి తీసింది. రామ్ చరణ్ కూడా 'ఆచార్య' రిజల్ట్ పై పెదవి విరిచిన విషయం తెలిసిందే. ఇప్పటికీ మెగా అభిమానుల్ని వెంటాడుతున్న 'ఆచార్య' ఫలితంపై తాజాగా సంగీత దర్శకుడు మణిశర్మ స్పందించారు. సినిమాకు మణిశర్మ అందించిన సంగీతంపై కూడా విమర్శలు ఎదురయ్యాయి. గతంలో మెగాస్టార్ నటించిన పలు సినిమాలకు మణిశర్మ సంగీతం అందించిన విషయం తెలిసిందే.ఫ్లాప్ సినిమాలకు కూడా మణిశర్మ అందించిన సంగీతం ఇప్పటికీ మారు మ్రోగుతూనే వుంది. చూడాలని వుంది బావగారు బాగున్నారా ఇంద్ర జై చిరంజీవ వంటి తదితర సినిమాలకు మణిశర్మ సంగీతం అందించారు. ఈ సినిమాల ఆడియో ఆల్బమ్స్ ఇప్పటికీ మెగా అభిమానుల్ని అలరిస్తూనే వుంటాయి. చిరు కు అలాంటి బ్లాక్ బస్టర్ ఆడియోలని అందించిన మణిశర్మ 'ఆచార్య'కు మాత్రం ఆ స్థాయి సాంగ్స్ ని నేపథ్య సంగీతాన్ని అందించలేకపోయాడు.దీంతో ఆయనపై చిరు అభిమానులు మండిపడ్డారు. ఇదే విషయాన్ని తాజాగా ఆలీ టాక్ షోలో అడిగితే మణిశర్మ షాకింగ్ విషయాన్ని బయటపెట్టడం విశేషం. ఈ ఆల్బమ్ లో రెండు పాటలు హిట్టయ్యాయని అయితే మిగతా పాటలకు కూడా ట్యూన్స్ ఇచ్చానని అయితే దర్శకుడు కొత్తగా కావాలని అడగడంతో వాటిని మార్చి వేరే ఇచ్చానని స్పష్టం చేశాడు.అంటే తాను హిట్ సాంగ్స్ ఇచ్చానని కానీ దర్శకుడు కొరటాల శివనే అలాంటి ట్యూన్ లు తీసుకున్నాడని అందులో తన తప్పేమీ లేదని ట్రిగ్గర్ ని కొరటాల శివ వైపు తిప్పడం ఆసక్తికరంగా మారింది. ఫైనల్ గా అంతా 'ఆచార్య' ఫ్లాప్ కి కారణం కొరటాల శివనే అని తేల్చేయడం కొసమెరుపు.

## యశోదలో ఇక ఆ పేరు కనిపించదు



సమంత యశోద పై నెలకొన్న వివాదానికి ఎట్టకేలకు శుభం కార్డు పడింది. ఈ సినిమాపై అభ్యంతరం వ్యక్తం చేసిన ఈవా ఆసుపత్రి నిర్వాహకులతో ఈ చిత్ర నిర్మాత శివలెంక కృష్ణ ప్రసాద్ సంప్రదింపులు జరిపి సమస్యను సామరస్యంగా పరిష్కరించారు. ఇకపై ఈ సినిమాలో ఈవా అనే పేరు కనిపించదు అని చెప్పారు. సరోగసీ ప్రధాన కథావస్తువుగా తీసుకుని సమంత నటించిన ఈ చిత్రం ఇటీవలే విడుదలై మంచి కమర్షియల్ సక్సెస్ సాధించింది.సినిమాలో సమంత తన నటనతో విమర్శకుల ప్రశంసలు కూడా పొందింది. అంతా సవ్యంగా ఉంది అనుకుంటున్న ఈ సినిమా అనూహ్యంగా వివాదంలో చిక్కుకుంది. ఈ సినిమాలో తమ సంస్థ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతిందని ఈవా హాస్పిటల్స్ ఎండీ మోహన్రావు అభ్యంతరం వ్యక్తం చేశారు. యశోద సినిమా నిర్మాత శివలెంక కృష్ణ ప్రసాద్ హీరోయిన్ సమంత డైరెక్టర్స్ హరీశ్ నారాయణ్ హరిశంకర్లపైన రూ.5 కోట్లకు పరువు నష్టం దావా కూడా వేశారు. దాంతో ఈ సినిమా చుట్టూ వివాదాలు అల్లుకున్నాయి.యశోద సినిమాలో తమ సంస్థ ప్రతిష్టకు భంగం వాటిల్లేలా ఈవా ఆసుపత్రి పేరును ఉపయోగించి చూపించారని దానివల్ల తమ సంస్థ ఇమేజ్ దెబ్బతింటోదని ఈ సినిమాను ఓటీటీలో ఇతర డిజిటల్ ప్లాట్ఫామ్లో ప్రదర్శించకుండా నిలిపివేసేలా ఉత్తర్వులు ఇవ్వాలని ఆ సంస్థ ఎండీ మోహన్రావు న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్పైన స్పందించిన సిటీ సివిల్ కోర్టు ఈ చిత్రం ఓటీటీలో ప్రదర్శనను నిలిపివేయాలని ఆదేశిస్తూ ఈవా ఆసుపత్రి పిటిషన్పై స్పందించాలని చిత్ర నిర్మాతకు దర్శకులకు నోటీసులు జారీ చేసింది. దీంతో యశోద సినిమా వివాదంలో చిక్కుకున్నట్లయింది.ఈ నేపథ్యంలో ఈ సినిమా నిర్మాత రంగంలోకి దిగి సమస్యను సామరస్యపూర్వకంగా పరిష్కరించే దిశగా దిద్దుబాటు చర్యలు చేపట్టారు. ఈవా సంస్థ అధినేతలతో మాట్లాడి వారి అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుని సినిమాలో ఈవా సంస్థ పేరు కనపడకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. దాంతో వివాదానికి ముగింపు పడినట్లయింది.

## శౌర్య బాబు భలే టైటిల్ పట్టాడే..!



యంగ్ హీరో నాగ శౌర్య సక్సెస్ ఫ్లాప్ లతో సంబంధం లేకుండా బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ దూసుకుపోతున్నాడు. హీరోగా ఈయన ఆ మధ్య కృష్ణ బ్రింద విహారి సినిమా తో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. టైటిల్స్ విషయంలో నాగ శౌర్య కాస్త ఎక్కువగానే వర్కౌట్స్ చేస్తాడు అనే అభిప్రాయం చాలా మందిలో ఉంది. ఆయన సినిమాల టైటిల్స్ కాస్త విభిన్నంగా క్యాచీగా ఉంటాయి అనే టాక్ ఉంది.ఇప్పుడు అదే టాక్ కంటిన్యూ అయ్యేలా నాగ శౌర్య కొత్త టైటిల్ ఉంది. విభిన్నంగా ఉండటంతో పాటు క్యాచీగా ఉందంటూ ఇండస్ట్రీ వర్గాల వారు మాట్లాడుకుంటున్నారు. ప్రస్తుతం శౌర్య బాబు చేస్తున్న సినిమా యొక్క టైటిల్ ను రంగబలి అంటూ ఖరారు చేసేందుకు పరిశీలిస్తున్నట్లుగా సమాచారం అందుతోంది.రంగబలి టైటిల్ రెండు సూపర్ హిట్ సినిమాల యొక్క టైటిల్స్ ను ఇన్స్పిరేషన్ గా తీసుకుని పెట్టినట్లుగా ఉంది అంటూ కూడా టాక్ వినిపిస్తుంది.మొత్తానికి నాగ శౌర్య సినిమా ఫలితం ఏమో కానీ రంగబలి టైటిల్ తో మాత్రం అందరి దృష్టిని ఆకర్షించడం ఖాయం అన్నట్లుగా టైటిల్ ను చూస్తూ ఉంటే అర్థం అవుతుంది.నాగ శౌర్య ఈ సినిమా కోసం కాస్త ఎక్కువ కష్టపడుతున్నాడు అంటూ యూనిట్ సభ్యులు చెబుతున్నారు. రామోజీ ఫిల్మ్ సిటీలో ఈ సినిమా కోసం భారీగా ఖర్చు చేసి ఒక సెట్టింగ్ ను వేయడం జరిగిందట. ఆ సెట్టింగ్ లోనే మెజార్టీ సన్నివేశాల చిత్రీకరణ జరుగుతోంది.ఆ మధ్య నాగ శౌర్య ఈ సినిమా షూటింగ్ లో పాల్గొన్న సందర్భంగానే అస్వస్థతకు గురి అయ్యాడు. మళ్లీ ఇప్పుడు షూటింగ్ లో జాయిన్ అయినట్లుగా తెలుస్తోంది.

## త్రివిక్రమ్ తో ఎన్టీఆర్.. మళ్లీ కలుస్తున్నారా?



టాలీవుడ్ లో స్టార్ హీరోల క్రేజీ ప్రాజెక్ట్ ల పరిస్థితి అనుకున్నది ఒక్కటి అయ్యింది మరొకటి అన్నట్టుగా మారుతోంది. ఇక హీరోతో అనుకున్న ప్రాజెక్ట్ కట్ చేస్తే.. మరో హీరోకు వెళుతోంది. దీంతో ముందు అనుకున్న హీరోకు.. దర్శకుడికి మధ్య ఏదో జరిగింది.. అందుకే అనుకున్న ప్రాజెక్ట్ చేతులు మారిందంటూ ప్రచారం జరగడం సర్వసాధారణంగా మారింది.ఈ ప్రచారానికి తగ్గట్టే హీరోలు దర్శకులు కూడా వ్యవహరిస్తుండటంతో మళ్లీ వీళ్లు కలిసి పని చేస్తారా? అనే అనుమానం అందరిలోనూ కలుగుతోంది. అయితే ఇక్కడ శాశ్వత శత్రువులు.. శాశ్వత మిత్రులు అంటూ వుండరు.సమయాన్ని.. సందర్భాన్ని బట్టి కలిసిపోతుంటారంతే. స్టార్ హీరోలు.. డైరెక్టర్లు కూడా అంతే.. ఒక్క హిట్టు పడగానే జాతకాలు సమీకరణాలు మారిపోయే ఇండస్ట్రీ ఇది. అందుకే ఎవరు ఎప్పుడు ఎలా కలుస్తారో.. ఎందుకు విడిపోయి దూరంగా వుంటారో చెప్పడం కష్టం. ఇదిలా వుంటే మాటల మాంత్రికుడు త్రివిక్రమ్.. ఎన్టీఆర్ మళ్లీ కలవాలనుకుంటున్నారా? .. ఇద్దరు కలిసి సినిమా చేయాలనుకుంటున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది.కొన్ని నెలల క్రితం త్రివిక్రమ్ - ఎన్టీఆర్ కలిసి ఓ భారీ సినిమా చేయాలనుకున్నారు. నందమూరి కల్యాణ్ రామ్ సమర్పణలో యువ సుధా ఆర్ట్స్ బ్యానర్ పై సుధాకర్ మిక్కిలినేని ఈ మూవీని నిర్మించాలని ప్లాన్ చేశారు. అధికారికంగా ప్రకటన కూడా వచ్చేసింది. ఇక అఫీషియల్ లాంచింగ్.. రెగ్యులర్ షూటింగ్ పై అప్ డేట్ రావాలి.. ఎన్టీఆర్ 'ఆర్ఆర్ఆర్' ని పూర్తి చేసి బయటికి రావడమే ఆలస్యం ప్రాజెక్ట్ పట్టాలెక్కడమే అనుకున్నారంతా కానీ కట్ చేస్తే.. సీన్ మారింది.ప్రాజెక్ట్ ఆగిపోయింది. ఇంత ఆర్భాటం చేసిన ఈ ప్రాజెక్ట్ ఎందుకు ఆగిందని చర్చ జరిగింది.






Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com